నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
శనివారం 24 జనవరి 2026 పేజీలు 8



- వెలుగొండలో మంత్రి నిమ్మల క్షేత్రస్థాయి తనిఖీ
- కాలువపై నడుస్తూ బైక్‌పై పర్యటించిన మంత్రి
- నిర్వాసితులకు న్యాయం తర్వాతే వెలిగొండ జాతి అంకితం
- రూ.456 కోట్ల పనులకు త్వరలో సీఎం భూమి పూజ
- వారం రోజుల్లో సీఎం చంద్రబాబు స్వయంగా సమీక్ష
- జగన్ హయాంలో పేపర్‌పైనే ప్రాజెక్ట్ పనులు
- కూటమిలో పరుగులు తీస్తున్న వెలిగొండ పనులు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

# బైక్‌పై బాస్..
# నిమ్మల ఫీల్డ్ తనిఖీ



**సూర్యప్రతినిధి, ఒంగోలు**

వెలుగొండ ప్రాజెక్టు పనులపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా క్షేత్రస్థాయిలోకి దిగారు. ఫీడర్ కెనాల్ కాలువపై నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు.



రెండు కిలోమీటర్ల మేర బైక్‌పై ప్రయాణించిన మంత్రి పనుల పురోగతిని నేరుగా అంచనా వేశారు. వారం రోజులలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టును సందర్శించనున్న నేపథ్యంలో శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి పరిశీలించారు. నిర్మాణాల్లో నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. పనుల్లో జాప్యం, నిర్లక్ష్యం సహించేది లేదని స్పష్టం చేస్తూ కాలపరిమితిలో ప్రాజెక్టు పూర్తి

మిగతా 6లో

వెలిగొండ ప్రాజెక్టును నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించిన తరువాతే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని టన్నెల్ 2, ఫీడర్ కెనాల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచు కుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ కాంక్రీట్ నాణ్యతా పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు



- సుచిత్ర వీరయ్య చౌదరి భర్త ఆశయాల కోసం పని చేయాలి
- జిల్లాలో గ్రంథాలయాల ఆధునికీకరణ, సేవల విస్తరణకు కృషి చేస్తా
- సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర, జిల్లాస్థాయిలో పూర్తి సహకారం
- ఘనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా సుచిత్ర వీరయ్య చౌదరి ప్రమాణస్వీకారం
- ప్రమాణోత్సవ సభలో మంత్రి డాక్టర్ స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

విద్యా, సాంస్కృతిక అభివృద్ధికి గ్రంథాలయాలు కీలకపాత్ర పోషించాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఒంగోలు కేంద్రంగా జరిగిన జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్‌పర్సన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి ప్రమాణస్వీకారంలో మంత్రి ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలో గ్రంథాలయ వ్యవస్థను పునరుజ్జీవింప జేసే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న

మిగతా 8లో





## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

### టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పార్టీ నేతలు మధ్య బర్తడే కేక్ కట్ చేశారు. నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



- రూ.484 కోట్లతో టెండర్ పనులు పూర్తి
- నగరంలో ప్రతి ఇంటికి, ప్రతిరోజు, ఏకకాలంలో తాగునీరిస్తాం: ఎమ్మెల్యే దామచర్ల
- ఒఎంసి భవనానికి కోటి నిధులు: ఎంపి మాగుంట
- రూ.247.22 కోట్లలో ఒంగోలు కార్పొరేషన్ అంచనాల బడ్జెట్‌కు కౌన్సిల్ సభ్యులు ఆమోదం

# త్వరలో అమృత్ 2.0 ప్రారంభం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: “ఇప్పుడిస్తున్న మూడు రోజులకసారి తాగునీటితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చివరి ఇళ్లకు నీరు సక్రమంగా రావడంలేదు. ఇకమీదట ఆపరిస్థితులు ఉండవు. ఒంగోలు నగరంలో ప్రతి ఇంటికి, ప్రతిరోజు, ఏకకాలంలో తాగునీరు ఇస్తాం. అమృత్ 2.0 పథకం ద్వారా అందుకు అవసరమైన



రూ.484కోట్ల నిధులు మంజూరయ్యాయి. టెండర్ల పని కూడా పూర్తి అయ్యింది. మెగా ఇంజినీరింగ్ కంపెనీకి టెండర్లు వచ్చాయి. 18 నెలల్లో వారు పనులు పూర్తి చేయాలి. ఆపనులు ఒంగోలు నగరంలో త్వరలో ప్రారంభం కానున్నాయి. ఒంగోలులో ఇప్పుడున్న పాత తాగునీటి పైప్‌లైన్‌లు అన్నీ మార్చేసి, కొత్త పైప్‌లైన్లు వేస్తాం. సాంకేతికత

మిగతా 6లో



5 లో...

ఘనంగా మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

# ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు





చీరాల, మేజర్‌న్యూస్: యువ గళం రథసారధి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు చీరాల నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా జరిగాయి. శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. చీరాల పట్టణంలోని గడియార స్తంభం వద్ద నిర్వహించిన ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. తొలుత కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సామాజిక సేవకు పెద్దపీట వేస్తూ చీరాల ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు అందజేశారు. ఇదే సందర్భంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మెప్మా ఆధ్వర్యంలో పేదల సంక్షేమం కోసం మంజూరైయినా రూ. 1 కోటి 48 లక్షల విలువైన రుణాలకు సంబంధించిన చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ వేడుకల్లో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, గుద్దంటి చంద్రమౌళి, గంజి పురుషోత్తం,సిద్ది వెంకట బుచ్చేశ్వరరావు, పొత్తూరి సుబ్బయ్య, ఎంఆర్ఎఫ్ రమేష్, వల్లపువేణు, దర్శి నాగేంద్ర మణి,శ్రీ వెంకటేశ్వర హోటల్ యజమాని నరసయ్య,తేజ పలువురు కౌన్సిలర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, నారా లోకేష్ రాష్ట్ర రాజకీయాల్లో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



## టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్

రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు ప్రజా దర్బార్ ఎంతగానో ఉపయోగపడుతుందని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులు జీవీ నాగేశ్వరావు అన్నారు శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఆయన సోదరుల శివప్రసాద్ సారధ్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి వినతిపత్రాలను స్వీకరించి మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని జి వి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి పి అధ్యక్షులు బొర్రా సూర్యరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు వాక చిరంజీవి సాయి తదితరులు పాల్గొన్నారు,

## బూదవాడలో 729వ నేత్రదానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: రోటరీక్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో బూదవాడ గ్రామంలో 729 వ నేత్ర దానం జరిగింది. గ్రామానికి చెందిన వజ్రాల పున్నారెడ్డి (77) మృతి చెందగా కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. గుం టూరు శంకర కంటి వైద్యశాల వైద్యులు డాక్టర్ కె.రాజేష్ బృందం బూదవాడ వచ్చి పున్నారెడ్డి కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసినందుకు దాత భార్య భారతి, కుమార్తెలు వెంకటరత్నం, సీతారామిరెడ్డి, రాజ్యలక్ష్మి, సుబ్బారెడ్డి గార్లను రోటరీక్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ అధ్యక్షులు బలగం కోటేశ్వరావు, కార్యదర్శి అలవల రాఘవ రెడ్డి, ట్రెజరర్ గోరంట్ల నాగేశ్వ రావు, సభ్యులు అలవల శ్రీనివాసు రెడ్డి, పులఖండం బద్రి రెడ్డి అభినందించారు.



## అర్చకుల సమస్యలను పరిష్కరించండి

కారంచేడు, మేజర్‌న్యూస్: దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారిగా మల్లవరపు నాగయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కారంచేడు అర్చక సంక్షేమ సంఘం సభ్యులు నాగయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అర్చకుల సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. తన దృష్టికి వచ్చిన అర్చకుల సమస్యలను పరిష్కరించేందుకు తొలి ప్రాధాన్యత ఇస్తానని అర్చకులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో అర్చక సంక్షేమ సంఘం కోశాధికారి వేదాంతం కిరణ్ కుమార్ అర్చక సంఘం నాయకులు బృందావనం గోపి, దిట్టకవి వాసుదేవ సంపత్ కుమార్ సభ్యులు పాల్గొన్నారు.

## కనక నాగవరపమ్మకు వెండి తొడుగు సమర్పణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం రావూరిపేటలో వెలసిన శ్రీ శ్రీ కనక నాగవరపమ్మ తల్లి అమ్మవారి స్వయంభూ ప్రతిమకు వెండి తొడుగును భక్తిశ్రద్ధలతో సమర్పించారు. బాపట్లకు చెందిన నంద్యాల నాగ పవన్‌భార్గవి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ. 1,62,830 వ్యయంతో అమ్మవారికి వెండి తొడుగును చేయించి, ఆలయంలో ప్యాక్స్ చైర్‌పర్సన్ యార్లగడ్డ లక్ష్మి చేతుల మీదుగా అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఓలేటి ఆంజనేయులు, నాగమల్లేశ్వరి, మీసాల శ్రీనివాసరావు దంపతులు, ఆలయ సిబ్బంది ప్రత్యూష, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

## ఉచిత వ్యాక్సినేషన్ శిబిరానికి విశేష స్పందన



పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు. సెంట్రల్ వారి ఆధ్వర్యంలో. స్థానిక బి.వి.ఆర్ రోటరీ భవనంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వ్యాక్సినేషన్ శిబిరానికి విశేష స్పందన లభించింది. చీరాల అపోలో హాస్పిటల్, సిరం కంపెనీ వైద్య బృందం పర్యవేక్షణలో మండలంలోని గ్రామాలలోని పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 9 నుండి 14 సంవత్సరాలలోపు. 762 బాలికలకు గర్భాశయం ముక ద్వారం వద్ద క్యాన్సర్ నివారణకు, ఉచితంగా వ్యాక్సిన్ పంపిణీ చేశామని రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణ మోహన్ తెలిపారు. సీరం కంపెనీ మేనేజర్ మాట్లాడుతూ ఈ టీకా ఆరు రకాల క్యాన్సర్ వ్యాధులను అరికడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా మాజీ జిల్లా గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పర్చూరు రోటరీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు , కోశాధికారి పంబి సదానంద రెడ్డి సభ్యులు భవనం రాజగోపాల్ రెడ్డి , కోట శ్రీనివాసరావు , కొల్లా నరేంద్ర కుమార్, పోలిశెట్టి చంద్రశేఖర్ రావు ,నాగు బడి సుబ్బారావు, తే ళ్ళ రమేష్ చంద్ర ,కాల్వ సత్యనారాయణ , కొల్లా సుబ్బారావు ,ఎల్ లక్ష్మణరావు , మున్నంగి వెంకటసుబ్బయ్య వివిధ పాఠశాల ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.



## బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా గోగినేని రామాంజనేయులు

సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా గోగినేని రామాంజనేయులు శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. గతంలో బాపట్ల డీఎస్పీగా విధులు నిర్వహించి టన గోగినేని రామాంజనేయులు ఇటీవల అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ క్రమంలో ఆయనను బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## లోకేష్ పుట్టినరోజు వేడుకలకు తరలిన టిడిపి శ్రేణులు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకల సందర్భంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో వేమూరు తరలి వెళ్లారు. భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి ద్విచక్ర వాహనాలతో అనేకమంది నాయకులు కార్యకర్తలు ర్యాలీగా భట్టిప్రోలు నుండి కోడిపుర్రు,చావలి,బలిజేపల్లి గ్రామాల మీదగా వేమూరు తరలివెళ్లి,అక్కడ వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరంలో పాల్గొని పలువురు రక్తదానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు,కంభం సుధీర్,కుంచే వెంకటేశ్వరరావు, కొలుసు శివన్నారాయణ,కనపర్తి వెంకయ్య, సంసుద్దీన్,పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు. అదేవిధంగా వెల్లటూరు నుండి మోటూరు పుణ్య శ్రీనివాసరావు ఆధ్వర్యంలో,వేములపల్లి జగన్నాధరావు ఆధ్వర్యంలో లంక గ్రామాల నుండి,పల్లికోన నుండి రాయన ప్రసాదరావు ఆధ్వర్యంలో,ఐలవరం నుండి మాచర్ల నాగరాజు ఆధ్వర్యంలో పలువురు టిడిపి శ్రేణులు వేమూరు తరలి వెళ్లి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.




## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: యువ గళం రథసారథి రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను మండల కేంద్రం అమృతలూరు ఉత్తర దళితవాడ నందు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆదేశాల మేరకు వేమూరు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి గంగాధర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమృతలూరు మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్స్ బహుకరణ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రంగినేని ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి శ్రీ రంగానే శ్రీనివాస్ ఎన్నారై మూడు లక్షల పైగా విలువచేసే పది కంప్యూటర్స్ ను శుక్రవారం బహుకరించారు. అదేవిధంగా కంప్యూటర్ రూమ్ గోడలకు ఆధునిక హంగులతో పెయింటింగ్స్ వేయించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తాను అభిమానించే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కంప్యూటర్ రూమును తన తల్లిదండ్రులైన శ్రీ రంగనేని రాంబాబు, అరుణ దంపతులు చేతుల మీదగా ప్రారంభోత్సవం చేయటం చాలా ఆనందంగా ఉంది అని ఆయన అన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇచ్చేందుకు సొంత ఖర్చులతో మాస్టారును ఏర్పాటు చేస్తాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నవీన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటూరి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్‌లో ...



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలో కర్నూల్ రోడ్డు సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నందు పోతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలలో పాల్గొన్ని కేక్ కట్ చేశారు. అనంతరం మానసిక వికలాంగులకు సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మండవ మురళి, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుండూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

మద్దిపూడి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన మద్దిపూడిలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. మండల టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, రాష్ట్రానికి దిశానిర్దేశం చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంటరీ టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి చేరెడ్డి నరసారెడ్డి, మద్దిపూడి సొసైటీ అధ్యక్షుడు ఎర్ర మోతు శ్రీనివాసులు, టీడీపీ సమన్వయకర్త రేగుల వీరనారాయణ, మాజీ జడ్పీటీసీ సభ్యులు తుళ్లూరి నరసింహారావు, మాజీ వైస్ ఎంపీపీ గొంటు హనుమరెడ్డి, ఉన్నత పాఠశాల విద్యా



కమిటీ చైర్మన్ ఉప్పు సాయి, తెలుగు యువత మండల అధ్యక్షులు మాకినేని శ్రీనివాస రావు, చిమట సొసైటీ డైరెక్టర్ ఇస్సాకు, కిలారి శ్రీను, పాలగిరి వెంకటేశ్వరరెడ్డి, కొణిదెన మోహన రావు, ఉమ్మనబోయిన సుబ్బారావు యాదవ్, సీనియర్ నేతలు సారెడ్డి పుల్లారెడ్డి, చేరెడ్డి చెంచిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అందుబాటులో 100 టన్నుల యూరియా

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రైవేటు డీలర్ల వద్ద వంద టన్నుల పైగా యూరియా అందుబాటులో ఉందన్నారు. అత్యవసరంగా వాడుకోవాల్సిన రైతులు ముందు తీసుకెళ్ళి ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయధికారి బి.ప్రసాదరావు తెలిపారు. రైతులు, అందరి అవసరాలకు తగినట్లు వచ్చేలా ప్రభుత్వ చర్యలు తీసుకుంటున్నట్లు ఏవో తెలిపారు. రైతులు సహకరిస్తే, సజావుగా పంపిణీ జరుగుతుందని సమన్వయంతో అన్నదాతలు సహకరించాలని ఆయన రైతులను కోరారు.

## కరేడులో లోకేష్ పుట్టినరోజు వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టిన రోజు వేడుకలు కరేడు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి నారా లోకేష్ బాబుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా స్వర్గీయ ఎన్.టి.రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాత మాగులూరులో పశు వైద్యశిబిరం



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని పాత మాగులూరు గ్రామంలో శుక్రవారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ వెంకట్రావు తెలిపారు ఈ సందర్భంగా గ్రామములోని పశువులకు ముఖ్యంగా గేదెలకు గొర్రెలకు దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ జిర్రా విజయబాబు వెటర్నరీ అసిస్టెంట్ ఎం మాధవి నాగరాజు మహమ్మద్ అలీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 25న కొరిశపాడులో రథసప్తమి వేడుకలు

కొరిశపాడు మేజర్‌న్యూస్: ఈనెల 25వ తేదీన ఆదివారం రథసప్తమి సందర్భంగా కొరిశపాడు లోని గాయత్రీ శక్తి పీఠంలో రథసప్తమిని పురస్కరించుకొని సూర్య భగవానుకి అభిషేకములు నవగ్రహ హోమములు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పెద్దలు తెలియజేశారు ప్రముఖ వాస్తు సిద్ధాంతి అయినాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పై పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## డాక్టర్ పెరుగు వైద్యశాలను సందర్శించిన ఎంపి వైవి

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలో వైస్సార్సీపీ నాయకులు,డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ యాదవ్ నూతనంగా నిర్మించిన సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి గురువారం సందర్శించారు. నూతనంగా నిర్మించిన సాయికృష్ణ ఆసుపత్రిలో సౌకర్యాలు గురించి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణను అడిగి తెలుసుకున్నారు .కరోనా సమయంలో కనిగిరిలో చేసిన సేవల గురించి వైవీ సుబ్బారెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో వైవీ భద్రారెడ్డి, ఒంగోలు వైస్సార్సీపీ ఇంఛార్జి చుండూరి రవిబాబు, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ,మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై.ఎం ప్రసాద్ రెడ్డి(బన్నీ),రాష్ట్ర కార్యదర్శులు కెవి రమణారెడ్డి, వై.వెంకటేశ్వర రావు ,కెవి ప్రసాద్,మాజీ పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ వెంకయ్య,మాజీ ఏఎంసీ చైర్మన్ సరితా,మున్సిపల్ వైస్ చైర్మన్ ఉపులిశాంతి,మాణిక్యరావు, జడ్పిటిసి కస్తూరి రెడ్డి, గాయం బలరామి రెడ్డి, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, బొర్రా రెడ్డి, ఓకే రెడ్డి, జయ రాములు రెడ్డి, నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ నగేష్ , న్యాయవాది శ్రీనివాసుల రెడ్డి,యకంటి శ్రీనివాసరెడ్డి, దాసరి మురళి, రామనబోయిన శ్రీనివాసులు, దేవరాజు, శేఖర్, తమ్మినేని సుజాత, సత్యవతి, మహేశ్వరి, షకీలా, సంఘ సుబ్బారెడ్డి, సిద్ధారెడ్డి, మండాది కృష్ణారెడ్డి , సుధాకర్ రెడ్డి, నాగూర్ బి, భారతి, నాయబ్ రసూల్, గురు ప్రసాద్, మోహన్ రెడ్డి ,భవనం కృష్ణారెడ్డి, పులి శీను, గంజి రవీంద్ర రెడ్డి, మణికంఠ రెడ్డి,కళ్యాణ్, మహేంద్ర, వెంకటేశ్వర్లు ,రమేష్ రెడ్డి, బొట్టు శీను, నరాల కొండారెడ్డి, మోడీ నారాయణ, గిద్ద తిరుపతయ్య, మేడి బోయిన నారాయణ , కొండయ్య,వెంకట కాశయ్య, తరితదులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి ,ఎస్టియార్ ,వి రామయ్య ,కె ఇంద్రభూపాల్ రెడ్డి ,బి రమేష్ ,బి నరసింహారావు ,రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి ,తమ్మనేని వెంకటరెడ్డి ,షేక్ అహ్మద్ ,కే మారుతి కుమార్ ,ఎన్ అంజి నాయుడు ,గాయం తిరుపతిరెడ్డి ,జంషీర్ ,అచ్చల రవి తదితరులు ఉన్నారు

## ఎమ్మెల్యే ముత్తుములను కలిసిన ఏజిపి రంగారెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు జూనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్‌గా నియమితులైన ముత్తుముల రంగారెడ్డి శుక్రవారం మధ్యాహ్నం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఏజీపీ రంగారెడ్డిని ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాలుగుళ్ళ శేషశయనా రెడ్డి, న్యాయవాదులు మోహన్,




తిరుమల ప్రసాద్, పోలిరెడ్డి, నాయక్, పిచ్చయ్య, విజయ్, టీడీపీ నాయకులు పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రోపా ధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లా శాఖ అధ్యక్షులు టి కెవిన్ ప్రసాద్ సహకారంతో మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులకు బుల్లెట్ స్టడీ మెటీరియల్ ను ఎంఈఓ మధుసూదన్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ-1 ఎన్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని బాగా చదివి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. మంచి సబ్జెక్టు నిపుణులచే మెటీరియల్‌ను తయారు చేయించిన రాష్ట్రోపాధ్యాయ సంఘం కృషిని ఆయన అభినందించారు. ఎస్టీయూ మార్కాపురం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసింవలి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో వంద శాతం ఉత్తీర్ణత



సాధించడానికి ఎస్టీయూ ఆధ్వర్యంలో బుల్లెట్ స్టడీ మెటీరియల్ రూపొందించబడినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు, ప్రధానోపాధ్యాయులు ఎన్ భాస్కర్ రావు, ఎస్ బీవీఆర్ కృష్ణారెడ్డి, ఇ.సుభాషిణి, బి.భారతి, పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## పేస్ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగానికి సంబంధించిన జి. విజయ్ కిరణ్‌కి సవిత యూనివర్సిటీ (చెన్నై) డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ స్టెగానోగ్రాఫిక్ అల్గారిథమ్ టు ఎన్‌హాన్స్ డేటా సెక్యూరిటీ ఇన్ మల్టీ మీడియా ఫైల్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను గౌరవ డాక్టరేట్‌ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ డాక్టరేట్ పొందిన జి. విజయ్ కిరణ్‌ని అభినందించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్. వీరాంజనేయులు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ అప్పారావు, అధ్యాపకులు డాక్టరేట్ పొందిన జి. విజయ కిరణ్‌ని అభినందించారు.

## పొట్లపాడులో శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటి విగ్రహాల ఏర్పాటు



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని పొట్లపాడు గ్రామంలో శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటి విగ్రహాల ఏర్పాటు ఫిబ్రవరి 4వ తేదీన అంగరంగ వైభవంగా జరగనున్నది. ఇందుకోసమే పొట్లపాడు గ్రామకమిటీ కనిగిరి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి లాయర్ వరికూటి నాగరాజును ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి ఆహ్వానించారు. విగ్రహాల ఏర్పాటు కార్యనిర్వాహకులు యాదగిరి పుల్లయ్య కురిచేడు మండల మాజీ జడ్పీటీసి వరికూటి వెంకటేశ్వర్లు పొదిలిలోని లాయర్ వరికూటి నాగరాజు నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది.

## సమయపాలన పాటించకుంటే చర్యలు: ఎంపీడీఓ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: గ్రామ సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండి సమయానికి కార్యాలయాలకు రాకుంటే చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ పి.అజిత హెచ్చరించారు. ఆమె మండలంలోని లక్కవరం, తూర్పు గంగవరం గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ప్రతిఒక్కరూ ఆలస్యానికి తగిన వివరణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. బయోమెట్రిక్ హాజర్ తప్పనిసరిగా వేయాలన్నారు. సచివాలయాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించద్దు. విధులపై బయటకు వెళ్లే వెళ్లే వారు సచివాలయ పరిధిలో అటెండెన్స్ వేసి మూవ్‌మెంట్ రిజిష్టర్లో ఎక్కడికి వెళ్తున్నారో నమోదుచేయాలని చెప్పారు. ఇంటి పన్నువసూళ్లను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇంటి పన్ను ఆన్లైన్ ద్వారా చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

## నేడు పట్టణంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పర్యటన



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో పలు అభివృద్ధి పనులను మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభిస్తారని మంత్రి కార్యాలయం ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. పట్టణంలో ఉదయం 10 గంటలకు స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాజ్యలక్ష్మి సెంటర్ వద్ద నుండి ఏ బి ఆర్ డిగ్రీ కాలేజ్ వరకు జరిగే ర్యాలీలో పాల్గొంటారని అనంతరం ఏబీఆర్ డిగ్రీ కాలేజ్ లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారని సాయంత్రం 4 గంటలకు రేపల్లె పట్టణం 13, 8, 26, 3 వార్డులలో నూతనంగా నిర్మించిన సి సి రోడ్లను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం 21వ వార్డులో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం, 22వ వార్డులో ఆధునీకరించిన జూనియర్ కాలేజ్ 12వ వార్డులో ఆధునీకరించిన టి ఎస్ ఆర్ పార్కులను పరిశీలిస్తారని తెలిపారు.



## మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి సౌజన్యంతో ఐటి విద్యాశాఖామంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా 200 మంది పేదలకు శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు తనయుడు యువ నేత రాకేష్ వర్మ చేతుల మీదగా అందజేశారు. తొలుత కేక్ కట్ చేసి మంత్రి లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోజరాజు, షేక్ బాజి, చీరాల శ్రీనివాసరెడ్డి, ఎట్రా రెడంకారెడ్డి, మద్దాల ముసలయ్య, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నారా లోకేష్ జన్మదిన వేడుకలు

కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు కొండేపిలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలశ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఒక ముఖ్య మంత్రి మనుమడుగా, ఒక ముఖ్యమంత్రి కొడుకుగా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి విలువలతో సంస్కారంతో పెరిగి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా కార్యకర్తల కోసం కార్యకర్తల సంక్షేమం నిధిని ఏర్పాటు చేసి ప్రమాదంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందేవిధంగా ఏర్పాటు చేసినటువంటి మహానాయకుడు నారా లోకేష్ అన్నారు పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా రాష్ట్ర మంత లక్షలాది సిసి రోడ్లు సైడ్ కాల్వలు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. త్వరలో యస్‌సి, యస్‌టి వికలాంగులు బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఐదు డయాలసిస్ యూనిట్లు మంజూరు కాగా అందులో ఒకటి కొండేపికి రావడం ఈప్రాంతపు ప్రజలు ఆనందించాల్సిన విషయమన్నారు. అంతకు ముందుగా రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య స్వామి పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# వాడవాడలా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర రాష్ట్ర మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు ముఖ్యఅతిథిగా హాజరై తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తల మధ్య కేకును కట్ చేసి పార్టీ అభిమానులకు ముఖ్య నాయకులకు పంచారు. అదేవిధంగా పట్టణంలోని బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లోకేష్ బర్త్‌డే కేక్ ను ఎమ్మెల్యే పట్టణంలోని గడే స్తంభం నుండి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వరకు భారీ ర్యాలీతో వెళ్లి కట్ చేశారు. అక్కడనుండి మండల పరిధిలోని వెదుళ్ళపల్లి బధిరుల ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర మంత్రి లోకేష్ బర్తడే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆశ్రమ విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటుచేసిన కేకును కట్ చేశారు. విద్యార్థిని విద్యా ర్థుల కు లోకేష్ పుట్టినరోజు సందర్భంగా నోటు పుస్తకా లను పంపిణీ చేశారు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం వారికి వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాటమరాజుతాండ రోడ్డుకు రూ. 1.65 కోట్ల నిధులు

**సూర్యప్రతినిధి, మార్కాపురం**



మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలు ఎన్నో ఆశలతో సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న కుంట – పుచ్చకాయలపల్లి రహదారి పునరుద్ధరణకు ఆమోదం తెలుపుతూ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి గుండంచర్ల, కలనూతల, సుంకేశుల, పుచ్చకాయలపల్లి గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేకించి వెలుగొండ ప్రాజెక్టు సుంకేశుల డ్యామ్ నుంచి పుచ్చకాయలపల్లి వరకు ఉన్న రహదారి అత్యంత తీవ్రంగా దెబ్బతినడంతో, స్థానిక ప్రజలు, రైతులు, వ్యాపారులు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు రోజూ తీవ్రమైన ప్రయాణ ఇబ్బందులు ఎదు ర్కొంటూ నరకయాతన అనుభవిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇటీవల ముంపు గ్రామాల ప్రజలు ఇదే సమస్యను రాష్ట్ర ఆర్ & బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించడం జరిగింది. మంత్రి వెంటనే సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులతో మాట్లాడి, కుంట నుంచి పుచ్చకాయలపల్లి వరకు రహదారి పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు ఆర్ & బీ శాఖ అధికారులు ఈ రహదారి పునరుద్ధరణ పనులకు రూ. 1.65 కోట్ల నిధుల మంజూరుకు పరిపాలనా ఆమోదం నేడు మంజూరు చేయడం జరిగింది.

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో ఎమ్మెల్యే, ఎంపి




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద శుక్రవారం రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో 'జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల' ప్రారంభ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ స్థానిక పాఠశాలలు కళాశాలల విద్యార్థులతో కలిసి అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. రహదారి భద్రతపై నినాదాలు చేస్తూ, ప్లకార్డులు పట్టుకున్న వందలాది మంది విద్యార్థులతో కూడిన భారీ ర్యాలీని ఎమ్మెల్యే, ఎంపీ జెండా ఊపి ప్రారంభించారు. పాత బస్టాండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులు రోడ్డు నిబంధనలపై అవగాహన కలిగి ఉండటం శుభపరిణామం. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను వివరించి 'రోడ్డు భద్రతా రాయబారులుగా మారాలి అని పిలుపునిచ్చారు. ఎంపీ తెన్నేటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు పాటించాలి, ప్రతి 2 వీలర్ దారుడు హెల్మెట్ ధరించి ప్రాణాలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు అదేవిధంగా మీ కోసం మీ ఇంటి దగ్గర మీ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తూ ఉంటారని మీరు నడిపే వాహనాలను హెల్మెట్ పెట్టుకుని అర్హదారి నియమాలు పాటిస్తూ సేపుగా గమ్యానికి చేరాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపీ విద్యార్థులందరితో కలిసి రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, ఇతరులను కూడా ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, రవాణా శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వేమూరులో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: యువ నేత తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ కేంద్రంలో నక్క ఆనంద బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లోకేష్ జన్మదిన పురస్కరించుకొని పార్టీ నేతలు తొలి సేవా, సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 288 మంది రక్తదానం చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వాహకులు రక్తదాన శిబిరంలో పాల్గొని నమూనాలు సేకరించారు. అదేవిధంగా విద్యార్థులకు పెన్నులు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమం లో కేకును కట్ చేసి లోకేష్ కు నియోజకవర్గం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ యువ నేత రాష్ట్ర భవిష్యత్ తరం నాయకుడన్నారు. నారా లోకేష్ జన్మదిన పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. యువతకు ఆదర్శవంతంగా నిలిచే నాయకుడు లోకేష్ బాబు అని ఆయన నేతృత్వంలో పార్టీ కార్యకర్తలకు సుస్థిర స్థానం లభించే విధంగా ముందుకు సాగుతున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రిగా ఆయన చేపడుతున్న కార్యక్రమాల ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, టిడిపి నేతలు జొన్నలగడ్డ విజయబాబు, డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, తూను గుంట్ల సాయిబాబా, గాజుల వెంకటసుబ్బయ్య, మైనేని మురళీకృష్ణ, దండే సుబ్బారావు, ఉక్కుర్తి నాగయ్య, వాక శేషుబాబు, కొత్తపల్లి రవీంద్రబాబు, శివారెడ్డి, ఎల్లారెడ్డి, మన్నే పసి, వెల్లుల రవి ప్రసాద్, షేక్ అనీఫ్, దోప్పలపూడి సుధాకర్, కొల్లూరు నాగ శ్రీధర్, సర్పంచులు కూచిపూడి రత్నకుమారి, వేమూరు శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు.



## రూ. 4 కోట్లతో ఆర్అండ్‌బి రోడ్డుకు భూమిపూజ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే చొరవతో గిద్దలూరు – నరవ – రాజు పాలెం ఆర్ అండ్ బి రోడ్డు ను డబ్లింగ్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని రూ. ప్రభుత్వం నుండి రూ. 4 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు. శుక్రవారం ఉదయం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఆఅ& అండ్ బి, డీఈ, ఏఈలు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ బుడతా మధుసూదన్, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.





# ఘనంగా లోకేష్ 43వ పుట్టినరోజు

**బ్లడ్‌డొనేషన్ డ్రైవ్‌లో 430 మంది రక్తదానం**

**ప్రజల నుంచి భారీ స్పందన**

**రక్తదానం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ 43వ పుట్టినరోజు సంద ర్భంగా కనిగిరి నియోజకవర్గంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌కు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ రక్తదాన శిబిరం ఉదయం 8గంటల నుంచే ప్రారంభమై సాయం త్రం వరకు కొనసాగింది. నియోజకవర్గం నలు మూలల నుంచి వచ్చిన యువతతో పాటు మహిళలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో మొత్తం 430 మంది రక్తదానం చేశారు. మండలాల వారీగా వివరాలు, 430 మంది పాల్గొన్న కనిగిరి టౌన్- 123 మంది, పామూరు-75 మంది, సీఎస్ పురం- 75 మంది, హెచ్.ఎం పాడు- 52 మంది, కనిగిరి రూరల్- 47 మంది, వెలిగండ్ల- 37 మంది, పీసీ పల్లి-21 మంది రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్తదానం చేసిన దాతలందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, మానవ సేవే మహత్తర సేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో లోకేష్ మీద ఉన్న అభిమానంతో పామూరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు ప్రత్తిపాటి నరసింహులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ప్రశంసనీయం.

అలాగే సీఎస్ పురం మండలం చింతపూడి గ్రామానికి చెందిన వరలక్ష్మి ,ప్రసాద్ దంపతులు కలిసి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఇంకా ఒకరు 151వసారి, మరొకరు 51వసారి రక్త దానం చేయడం ఈశిబిరానికి మరింత ప్రత్యేకత ను చేకూర్చింది. అలాగే ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కూడా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతి నిధులు, కూటమి శ్రేణులు, పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. మాన వతా విలువలకు ప్రతీకగా నిలిచిన ఈ రక్తదాన శిబిరం, సమాజంలో సేవాభావాన్ని మరింత బలపరిచిందని ఉగ్రనరసింహారెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, బి రమేష్,ఎస్ తిరుపతిరెడ్డి, ఇంద్రభూపాల్ రెడ్డి, వి రామయ్య, బి.నరసింహారావు, నాయకులు షేక్ అహ్మద్, తమ్మనేని వెంకటరెడ్డి, గాయం తిరుపతి రెడ్డి, ఎన్ అంజినాయుడు, కె మారుతి కుమార్, అచ్చాల రవి, బోయళ్ళ నారాయణరెడ్డి, జంషీర్, పాటూరు నాగ, బుల్లా బాలబాబు ఉన్నారు.

## సంజీవిని అనాధ ఆశ్రమంలో...



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోనీ కాలనీ నందు 'సంజీవిని అనాద ఆశ్రమంలో' విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్ర మం నిర్వహణ సంస్థ డైరెక్టర్ ఓ.రాజశేఖర్ వారు ఏర్పాటు చేసిన వేడుకలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు స్వయంగా అన్నదానంలో పాల్గొని వడ్డించి వారి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. చివరగా ఆశ్రమ నిర్వాహకులు, పట్టణ నాయకులు క్రిష్ణ కిశోర్‌ని శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బోయిలపల్లి కిషోర్, పట్టణ అధ్యక్షుడు షేక్ షెహన్ షావలి, కౌన్సిలర్లు లోక్కు రమేష్, షేక్షా వలి, పట్టణ నాయకులు బిల్లా రమేష్, మండ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బెంగుళూరులో...



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం బెంగుళూరు నగరంలో మండలానికి చెందిన టీడీపీ జనసేన బిజెపి కూటమి నాయకులు మండల టిడిపి సీనియర్ నాయకుడు సమ్మనరమణయ్య అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానుల హర్షధ్వానాల మధ్య కేక్ కటింగ్ చేసి పంచుకుని పలువురికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో రక్తదాన శిబిరం



పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి, యువ నాయకుడు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రమైన మార్కాపురంలో అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం విశేష స్పందన పొందింది. ఈ సేవా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు, ఎమ్మెల్యే సహోదరుడు కందుల రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు మార్కాపురం ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఉప సర్పంచ్ షేక్ జిలాని భాషలు హాజరై రక్తదాతలను ఉత్సాహపరిచారు. . మార్కాపురం నియోజకవర్గ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేయడంపై ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రక్తదాన శిబిరంలో వందలాది మంది యువకులు మరియు పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.



## తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో రక్తదానం

పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముప్పవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్, తెలుగు మహిళ అధ్యక్షురాలు గుంటుపల్లి రాధా రాణి మంత్రి లోకేష్ పుట్టినరోజు కేకును కట్ చేసి నాయకులందరికీ పంచి పెట్టారు. ముందుగా విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 30 మంది కార్యకర్తలు నాయకులు రక్తదానం చేశారు. అనంతరం జరిగిన సభలో మండల నాయకులు రావూరి రమేష్ , కుక్క పల్లి ఏడుకొండలు మాట్లాడుతూ యువ గళం ద్వారా రాష్ట్రమంతా పాదయాత్ర చేసి, ప్రజా సమస్యలు తెలుసుకుని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి నారా లోకేష్ ప్రముఖ పాత్ర వహించాడు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భం గా చీమకుర్తి పట్టణ అధ్య క్షులు ముప్పూరి చలమయ్య అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్య కర్తల సమావేశం, కేక్ కటింగ్, గవర్నమెంటు హాస్పిటల్‌లో పేషెంట్స్ కి బ్రెడ్, పండ్ల పంపిణీ, బధిరుల పాఠశాలలో కేక్ కటింగ్, విద్యార్థులకి భోజనం అన్నా క్యాంటిన్ నందు పేదలకు ఉచితంగా భోజనంఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య, క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ల గంగాధర్, రావిపాటి రాంబాబు,రామినేని యోగయ్య, రావిపాటి శ్రీను,గొల్లపూడి కోటేశ్వరావు, జానీ, ములే పాపిరెడ్డి, అవనిగడ్డ శేషారావు, దాసరి సురేష్, మద్ది వెంకట్రావు, ధనేకుల నాగయ్య, చలువాది జగదీష్, కోడూరి శ్రీను, కంకణంపాటి బుజ్జి, యడ్లపల్లి సురేష్, మలినేని అశోక్, నర్రా నాగరాజు, గుడిపూడి అనిల్, గంగుల శివ పార్వతి, కర్ణ ప్రసాద్, మోమిన్, రఫి, బాజీవలి, జాకీర్, దుడ్డు రంగనాయకులు,రావిపాటి మోహన్, మందాటి చిరంజీవి పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జి, యూనిట్ ఇంచార్జి లు, బూత్ ఇంచార్జిలు, వార్డ్ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు

# కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

**గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు, ప్రజలకు సంక్షేమ పథకాలు**

**ఐదేళ్ళ జగన్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యం**

**అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల్లో మంత్రి స్వామి, మార్కిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య**

సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : కూటమి 18 నెలల పాలనలోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శు క్రవారం ప్రకాశం జిల్లా సింగరాయకొండలో కోటి రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభో త్సవం, శంకుస్థాపనలు జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డిఎస్ బీవీ స్వామి, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య రూ. 30 లక్షలతో నిర్మించిన పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ భవనం, రూ. 40లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించారు. అనంతరం మరో రూ. 30లక్షల విలువైన సీసీ రోడ్లకు



శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి శూన్యం. కూటమి 18 నెలల పాలనలోనే గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణం, ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపా యాలతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలు చేశామన్నారు. జగన్ పాదయాత్ర కాదు తలకిందులుగా తపస్సు చేసినా ప్రజలు నమ్మరన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రజలు కూటమి సుస్థిర పాలన కోరుకుంటున్నారనిమంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



# త్వరలో అమృత్ 2.0 ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి** జోడించి తాగునీటి సరఫరాలో మెరుగైన వ్యవస్థను ప్రజలకు అందిస్తాం"అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. శుక్రవారం ఒంగోలు నగరపాలక సంస్థ పాలకవర్గ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఎక్స్‌అఫిషియో మెంబర్ల హోదాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు పై విధంగా ప్రకటన చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ గత ఏడాది జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో గాంధీపార్కు, కోర్టు సెంటర్ రోడ్డు విస్తరణ, కొత్త మార్కెట్ రోడ్డు, ఊరచెరువు అభివృద్ధి,కొత్తపట్నం బస్టాండ్ డవలప్‌మెంట్, కొన్ని చోట్ల డివైడర్లు ఏర్పాటు ఇంకా కొన్ని రోడ్ల విస్తరణ పనులు ప్రధానంగా ఎంచుకొని చేశామని చెప్పారు. ఈ ఏడాది కొన్ని ప్రాధాన్యత పనులు ఎంచుకొని పనిచేస్తామని చెప్పారు. అందులో ప్రధానంగా అమృత్ 2.0పనులు, ట్రంకురోడ్డు విస్తరణ పనులు, మంగమూరు రోడ్డును డబుల్‌రోడ్డుగా మార్చడం, శ్రీనివాసమహల్‌రోడ్డును మూక్తి నూతలపాడు వరకు డబుల్‌రోడ్డుగా అభివృద్ధి చేయడం లాంటివి ఉన్నాయని వివరించారు. ఒంగోలు నగరంలో ఉన్న పోతురాజు కాలువ, నల్లకాలువ ఆధునీకరణ పనులుకు రూ.150కోట్ల నిధులు అవసరమవుతాయని, ఈవిషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లామని చెప్పారు. ఆనిధులు కూడా వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒంగోలులోని అన్నీ ప్రాంతాలలో సిమెంటు రోడ్లు, కాల్వలు ఏర్పాటు చేయాలంటే దాదాపు రూ.750కోట్ల నిధులు అవసరముందని వివరించారు. అందులో రూ.130కోట్లతో 15పెద్ద డ్రెయిన్లు ప్రతిపాదించామని చెప్పారు. అమృత్ 2.0 పనులు పూర్తి అయిన తరువాత ఈ పనులన్నీ ప్రాధాన్యత క్రమంలో చేపడతామని ప్రకటించారు. రాంనగర్ గ్రీన్ బెల్ట్ పనులు త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. అగ్రహారం రైల్వే అండర్ పాస్ పనులు కూడా తుది దశకు వచ్చాయని వివరించారు. అందరి సహకారంలో ఒంగోలు నగరంలో ఒకేరోజు 5వేల మొక్కలు నాటడం జరిగిందన్నారు.

**ఆకాశరామన్న ఉత్తరాలు హాస్యాస్పదం**

తాను చేసే అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేక కొంతమంది ఆకారామన్న ఉత్తరాలు రాసి తన ప్రతిష్ట దిగజార్జే పని చేస్తొన్నారని చెప్పారు. తన ప్రతి పుట్టిన రోజును టార్గెట్ చేసుకొని ఈవిధమైన దుష్పచారానికి తెరతీస్తున్నారని మండిపడ్డారు. అలాంటి వారి చేష్టలను పట్టించుకోవాల్సిన పనిలేదన్నారు. తానేంటో ప్రజలకు తెలుసని వివరించారు.

**కార్పొరేషన్ భవనానికి కోటి నిధులు: ఎంపి మాగుంట**

ఒంగోలు కార్పొరేషన్ కొత్త బిల్డింగ్ నిర్మాణానిక కోటి నిధులు ఇస్తానని ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రకటించారు. ఒంగోలు కార్పొరేషన్ బడ్జెట్ అన్నీ విధాల చాలా బాగుందని కితాబిచ్చారు. ఒంగోలు ఎమ్మెల్యే జనార్ధన్ సారథ్యంలో ఒంగోలు నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతుండటం ప్రశంసనీయమన్నారు. కార్పొరేటర్లంతా కలిసి కట్టుగా పనిచేసి ఉన్న కొద్ది కాలంలో ఒంగోలు నగర అభివృద్ధికి పాటు పడాలని పిలుపునిచ్చారు.

**రూ.247.22 కోట్లతో ఒఎంసి బడ్జెట్‌కు ఆమోదం**

2025-26 సంవత్సరమునకు సవరించిన బడ్జెట్, 2026-27 సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలు రూ.247.22కోట్లకు శుక్రవారం జరిగిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఇందులో ఖర్చు రూ.233 కోట్లు కాగా మిగులు రూ.14.21 కోట్లకు ఆమోదం లభించింది. ఈబడ్జెట్‌లో సుమారు రూ.77 కోట్లతో మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. మిగులు బడ్జెట్‌ను కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టాడాన్ని ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అభినంధించారు. అధికార తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు దాచర్ల వెంకట రమణయ్య, అంబటి ప్రసాదరావులు ఈబడ్జెట్ తయారి అంతా వాస్తవాలకు లోబడి ఉందని పేర్కొన్నారు. రెవిన్యూ రాబడి మీద దృష్టి పెట్టాలని సీనియర్ కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్ బాబు సూచించారు. సమావేశంలో డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, కమిషనర్ కె వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

**లోకేష్‌కు శుభాకాంక్షలు**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాలులో మేయర్ గంగాడ సుజాత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావులు కత్తిరించారు. లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బైక్‌పై బాస్.. నిమ్మల ఫీల్డ్ తనిఖీ

**మొదటి పేజీ తరువాయి** కావాలని సూచించారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే జిల్లాకు సాగునీటి భద్రత మరింత బలోపేతం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. మంత్రి స్వయంగా ఫీల్డ్‌లోకి రావడంతో వెలుగొండ పనుల్లో వేగం పెరుగుతుందన్న విశ్వాసం రైతుల్లో వ్యక్తమవుతోంది. ఈ సందర్బంగా మంత్రి మాట్లా డుతూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. వారం రోజులలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష చేపడతారు అని వెల్లడించారు. రూ.456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. 5 ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి





చేశాం అని చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, తాము 50 రోజుల్లోనే చేసి చూపించామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్‌లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్‌కు చంద్రబాబు భూమిపూజ చేస్తుంటే నాడు పూర్తయినట్లుగా జాతికి అంకితం అంటూ మోసం, దగా చేశారు అని మంత్రి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతుందని ప్రకటించారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూ ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశారని మంత్రి నిమ్మల.రామానాయుడు దుమ్మెత్తిపోశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు, మార్కాపురం జాయింట్ కలెక్టర్లు గోపాలకృష్ణ, పులి శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఎస్ఈ, ఈఈలు, ఇతర సీనియర్ అధికారులు హాజరై పనుల వివరాలను తెలియజేశారు.

## ఎమ్మెల్యే దామచర్లకి హృదయపూర్వక అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (రిమ్స్)లో గత 10 సంవత్సరాలుగా ఎలాంటి అంతరాయం లేకుండా పేద రోగులు, వారి సహాయకులకు ఉచితంగా శుద్ధమైన తాగునీటిని అందిస్తున్న ప్రజా సేవకులు దామచర్ల జనార్ధన్‌రావు అంకితభావ సేవలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. 23-01-2016న ప్రారంభమై, పేదల సేవే పరమావధిగా భావించి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులకు తమ స్వంత నీటి ప్లాంట్ ద్వారా గత 10 సంవత్సరాలుగా ఎటువంటి అంతరాయం లేకుండా ఉచితంగా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తూ వస్తున్న మీ సేవ అపూర్వం, ఆదర్శనీయం. ఇది కేవలం ఒక సేవ కాదు ఇది




మానవత్వానికి నిదర్శనం, సామాజిక బాధ్యతకు ప్రతీక, నిరంతర సేవాభావానికి చిర స్థాయిగా నిలిచే ఉదాహరణ. మీ సేవలు ఇలాగే కొనసాగాలని, మరెన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో నిలిచిపోవాలని డా.నామినేని కిరణ్ కుమార్ ఆకాంక్షిస్తున్నామన్నారు.



## శభాష్ సిఐ

### క్షత గాత్రురాలును హాస్పటల్‌కు తరలించిన సీఐ

### నిండు ప్రాణాన్ని కాపాడిన సిఐ రామారావు

దర్శి మేజర్‌న్యూస్: సకాలంలో స్పందించి ఓ నిండు ప్రాణాన్ని దర్శి సీఐ రామారావు కాపాడిన సంఘటన శుక్రవారం శంకరాపురం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ఉల్లగల్లు గ్రామానికి చెందిన తప్పెట చిన్న, రాజ్యం ఇరువురు దంపతులు.చిన్న ఒంగోలులో వాచ్మెన్‌గా పనిచేస్తు అక్కడే నివాసం ఉంటున్నాడు. ఉల్లగల్లు బ్యాంకు లోనే నగదును తీసుకొని ఒంగోలు వెళుతుండగా శంకరాపురం తిమ్మాయపాలెం మధ్యలో ప్రమాదం చోటుచేసుకుంది. స్కూల్ బస్సు స్కూటీ ఢీకొన్న సంఘటనలో చిన్న అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య రాజ్యం తీవ్రగాయాలై ఉంటాన్ని ఒంగోలు వెళ్తున్న సిఐ రామారావ్ గమనించారు. 108 వాహనం రాకపోవడంతో ఆమెను ఆటోలో హాస్పటల్ కు తరలించి ప్రాణాలు కాపాడాడు. వెంటనే రాకపోకలను పునరుద్దించారు. సిఐ రామారావు మానవత్వాన్ని పలువురు అభినందించారు.



## ఆస్పత్రులు బిల్లులు,ఆర్థిక ఇబ్బందులు తొలగించడానికే సీఎంఆర్‌ఎఫ్

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి మేజర్‌న్యూస్: వివిధ అనారోగ్య సమస్యలు ఇతర కారణాలతో ఆసుపత్రులు పాలవుతున్న బాధితుల ఆర్థిక ఆర్థిక ఇబ్బందులు తొలగించడానికే ముఖ్యమంత్రి సహాయనిదని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. కూటమి ప్రభుత్వం నుంచి దర్శి నియోజకవర్గం లోని అనారోగ్య బాధితులకు మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని లబ్ధిదారులకు, వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారవు , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏ.ఎం.సి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు. దర్శి లోని టిడిపి కార్యాలయం లో కూటమి నాయకులతో కలిసి సీఎంఆర్. ఎఫ్ చెక్కులు 107మందికి రూ. 87,16,054లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల్ని అందచేశారు.

## సిఆర్‌పిలకు శిక్షణ

నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని డిఆర్‌డిఏ - వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో ఇ-నారీ, సి.ఆర్.పిలకు శిక్షణ కార్యక్రమం ఏపీఎం బి.నరేంద్రకుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఉన్న సభ్యులు తీసుకున్న అప్పులు సక్రమంగా తిరిగి చెల్లించే అంశాలు గురించి ఒక్కో ఈ నారీ తమకు కేటాయించిన 10 గ్రూప్ లకు మన డబ్బులు - మన లెక్కలు యాప్ గురించి సభ్యులు అందరి దగ్గరికి వెళ్లి వారికి తెలియజేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇనారీలు, సీసీలు రామకృష్ణ, రమణమ్మ, అరుణ, కవిత, మేరీ, అకౌంటెంట్ కోటేశ్వరి, వి.ఓ.ఏలు పాల్గొన్నారు.

# లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో వాటర్ గ్రీజర్ వితరణ




రేపల్లె మేజర్ న్యూస్; రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర యువ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ పుష్కరించుకొని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మైనేని వారి పాలెం లో గల వృద్ధాశ్రమంలో వృద్ధులకు బట్టలు వాటర్ గీజర్ తదితర వస్తువులను అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలను విస్తరిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తూ స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా ఆయన చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయం అన్నారు. యువతకు ఉపాధి కల్పన, రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా సాగుతున్న లోకేష్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకమని, రాష్ట్ర రాజకీయాలకు దిశానిర్దేశం చేసే నేతగా నారా లోకేష్ ఎదుగుతున్నారని కొనియాడు తూ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గుర్రం మురహరి, సర్పంచ్ గంగాధర్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ పంతాని సాయికు మార్,సుభాష్, వుయ్యూరి శ్రీనివాసరావు, జొన్న వాసు, ఉయ్యూరి గంగాధర్, కుమారస్వామి, డొక్కు బుజ్జి, ఆశ్రమ నిర్వాహకులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ కడియాల లలిత్ సాగర్ చేతుల మీదగా సీఎం సహాయ నిధి కింద కొర్రపాటి లక్ష్మీనారాయణకు రూ.4,12,000లు వారి భార్య కొర్రపాటి రమణమ్మకు చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, కొర్రపాటి రామయ్య, క్లస్టర్ ఇంచార్జీ రాచకొండ వెంకట్రావు నారిపెద్ది కల్యాణ్ చక్రవర్తి, సొసైటీ చైర్మన్ వి.సుబ్బయ్య, పోలంరెడ్డి రమణారెడ్డి, సోము శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## నారా లోకేష్ జన్మదిన వేడుకలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను చందోలు గ్రామంలో మండల టీడీపీ కన్వీనర్ మహమ్మద్ అష్ఫల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు ఎండి ఖాసీం, నీటి సంఘం డీసీ ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రజాక్, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు హుస్సేన్ బేగ్( దాదా), టీడీపీ నాయకులు ఖాజా, సాదిక్, సోహెల్, ఫెద్రిక్, సాగర్‌తో పాటు టీడీపీజనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## దేవాదాయ శాఖ బాపట్ల జిల్లా అధికారిగా నాగయ్య బాధ్యతలు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ బాపట్ల జిల్లా అధికారిగా మల్లవరపు నాగయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని ఆలయాల పరిరక్షణకు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనను ముత్తుపల్లి సీతారామస్వామి వారి దేవస్థానం అనువంశిక ధర్మకర్త శ్రీమన్ వేదాల తాతాచార్యులు దేవాదాయశాఖ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## రక్తదాన శిబిరంలో మండల టిడిపి నాయకులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: యువగళం సారధి,టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కనిగిరి పట్టణంలో అమరావతి గ్రౌండ్స్ నందు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమంలో మండలంలోని సుమారు వందమంది కార్యకర్తలు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ అధ్వర్యంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు అందజేసిన బ్లడ్ క్యాంపు సర్టిఫికేట్స్ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి రక్తదానం చేసినవారికి అందజేసి అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదాన శిబిరం నందు పాల్గొన్న ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### - రూ. 2 లక్షల ఆస్తి నష్టం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎస్సీ కాలనీలోని విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒకనిరుపేద కుటుంబం వీధినపడింది మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లి ఎస్సీ కాలనీలో చోటుచేసుకున్న ఈ అగ్ని ప్రమాదంలో మురారి శ్యామల అనే మహిళకు చెందినఇల్లుపూర్తిగా కాలిబూడిదైంది. బాధితురాలుమరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఇంట్లో ఒక్కసారిగావిద్యుత్,షార్ట్,సర్క్యూట్సంభవించి మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు ఇల్లంతా వ్యాపించడంతో ఇంట్లోని సామాగ్రి, నిత్యావసరాలు, ఇతర విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 2 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితురాలు శ్యామల కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది.ప్రమాద సమాచారం అందిన వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపుచేసే ందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే ఇల్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. నిరుపేదరాలైన తనను ప్రభుత్వంఆదుకోవాలని బాధితురాలు కోరుతున్నారు.

## పాడి రైతులకు రూ.2.15 లక్షలు చెక్కులు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి సంగం డెయిరీ నిరంతరం కృషి చేస్తోందని సంగం డెయిరీ డైరెక్టర్ నర్రా వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ధూళిపూడి పాల సేకరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పశు సంక్షేమ పథకం క్రింద రేపల్లె ఏరియాలోని అచ్యుతపురం, పిట్టలవానిపాలెం బిఎంసీలకు చెందిన అర్హులైన రైతులకు పశు సంక్షేమ పథకంలో భాగంగా రూ.2.15 లక్షలు చెక్కులు పంపిణీ చేశారు. నగరం మండలం, దాసరిపాలెం కేంద్రానికి చెందిన నున్నా సాంబశివరావుకు రూ.50 వేలు, నున్నా శ్రీనివాసరావుకు రూ.60 వేలు, నిజాంపట్నం మండలం, పల్లపట్ల గ్రామానికి చెందిన యల్లావుల భిక్షాలుకు రూ.55 వేలు, యేమినేనివారిపాలెం కేంద్రానికి చెందిన దాసరి వెంకటేశ్వరరావుకు రూ.50 వేలు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోనల్ మేనేజరు టి. వీరేంద్ర, పశు వైద్యులు డి. రాకేష్, బిఎంసీల ఇన్‌చార్జీలు ఎస్‌కెఎండి ఇస్మాయిల్, సజ్జ ప్రవీణ్, ఓ. నాగమణి, సూపర్‌వైజర్లు కారంకి చైతన్య, జి. శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌లో ఉచిత అన్నదానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను గిద్దలూరు పట్టణంలో సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలతో పట్టణంలోని అన్న క్యాంటిన్‌లో పేద ప్రజలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పేద ప్రజలకు అన్నదానం చేశారు.



## వైభవంగా శ్రీ లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణం

చిన్నగంజాం, మేజర్ న్యూస్: చిన్నగంజాం మండలం పల్లెపాలెం గ్రామంలో శుక్రవారం శ్రీలక్ష్మి నృసింహస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు మాజేటి శ్రీనివాస్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాట ప్రదర్శన, మధ్యాహ్నంభక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ సేరు వెంకటేశ్వర్లు, సెక్రెటరీ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్, శ్రీరామ్ మూర్తి, శ్రీను, సేరు నరసింహ రావు, రాఘవ, రాఘవయ్య, సేరు రాజు, నాగరాజు, చెంచురామయ్య, నాగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## అభిమాన నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు

దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని అంబేద్కర్ సర్కిల్లో రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల యువ నాయకులు వీరపునేని వెంకన్న చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు అనంతరం విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు విప్పర్ల శేషు, సింగమ నేని హనుమంతు, కామేపల్లి చెంచయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్థానిక బస్టాండ్ సెంటర్లో...

దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోడీ అంజనేయులు మాజీ మండల అధ్యక్షులు నాగులసాటి శివ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతి పోగు చెన్నయ్య, తోహిద్, పత్తి వెంకటేశ్వర్లు, వీరాంజి, రమణ యాదవ్, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మంగమూరు రోడ్డులో మద్దిచెట్టు దగ్గర సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ మన్నం ప్రసాద్, రాష్ట్ర పొగాకు సమాఖ్య చైర్మన్ మండవ జయంత్ బాబు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆదక స్వాములు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, పార్లమెంట్ సెక్రటరీ దార్ల రామారావు, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవ రావు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, తేళ్ళ మనోజ్ కుమార్, మరెళ్ల శేషయ్య, పోతినేని శ్రీనివాసరావు, పార్లమెంట్ ఎస్సి సెల్ సెక్రటరీ రంపతోటి అంకారావు, మద్దినేని హరిబాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు అబ్బూరి శ్రీనివాసరావు, కూనంనేని లోకేష్, మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మి వరప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి దేవబత్తిన ప్రసాద్, పత్తిపాటి వెంకటేశ్వర్లు, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నందిగం కోటయ్య, ఎయంసి డైరెక్టర్లు పైడి నాగేశ్వరరావు, కొనిజేటి ధనుష్, దుగ్గినేని నరసింహారావు, కంకణాల గోపి, ప్రభాకర్, తిరుపతి స్వామి, బోడపాటి చంద్రశేఖర్, దాసరి రమేష్, ఆరోన్, అంకిరెడ్డి, వరప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## రూ.3.19 కోట్లు పీఎం స్వనిధి రుణాలు అందజేత

### క్రిడెట్ కార్డులు అందించిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే జనార్ధన్

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ప్రధాన మంత్రి స్వనిధి పథకం కింద ఒంగోలు నగరంలోని 1048 మంది వీధి వ్యాపారులకు రూ.3.19 కోట్ల విలువైన రుణాలకు సంబంధించిన చెక్కులను, క్రిడెట్ కార్డులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిలు శు క్రవారం అందజేశారు. మెప్మా ఆధ్వర్యంలో చేపట్టిన ఈకార్యక్రమాన్ని శు క్రవారం ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమం లో ఎంపీ, ఎమ్మెల్యే ముఖ్యఅతిధులుగా పాల్గొని లబ్ధిదారులకు మెగా చెక్కును, క్రిడెట్ కార్డులు అందించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, మెప్మా సిటి మిషన్ మేనేజర్ సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ డోజర్ లిఫ్టర్ ప్రారంభం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 15వ ఆర్ధిక సంఘం నిధులు సుమారు రూ.22 లక్షలతో నూతనంగా కొనుగోలు చేసిన 50 హెచ్‌పి సామర్థ్యం కలిగిన ట్రాక్టర్ డోజర్ లిఫ్టర్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డిలు శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఇంజినీర్ ఏసయ్య, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరి సూపర్ వైజర్ ఎన్ పిచ్చయ్య,పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.








ఒంగోలు విశ్వహిందూ పరిషత్ వారి అయోధ్యభవన్ మూడో వార్షికోత్సవ వేడుకలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి: కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించడం ద్వారా వాటిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో రహదారి భద్రత జిల్లా కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, వాటికి దారి తీసిన పరిస్థితులు, నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుతో కలిసి కలెక్టర్ సమీక్షిం చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 22 ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రహదారి భద్రతకు సంబంధించిన వివిధ శాఖల ఉన్నతాధి కారులతో కమిటీని ఏర్పాటు చేసి ఈ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిటిసి సుశీల, మార్కాపురం ఆర్టీవో శ్రీచందన, రోడ్లు భవనాల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ రవి నాయక్, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డి.సి.హెచ్.ఎస్. శ్రీనివాస నాయక్, ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు పాల్గొన్నారు.









## క్యాటరర్స్ అసోసియేషన్‌కు అండగా ఉంటాం: ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్యాటరర్స్ అసోసియేషన్‌కు అండగా ఉంటామని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. క్యారెక్టర్స్ అసోసియేషన్ ఫెడరేషన్ ఆఫ్ ప్రకాశం జిల్లా ప్రమాణ స్వీకారోత్సవం పట్టణంలోని సాయి ఐటిఐ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. గుజరాత్ నుంచి ఆల్ ఇండియా కాట్రర్స్ ఫెడరేషన్ సౌత్ జోన్ అధ్యక్షులు అతుల్ మెహతా, రాష్ట్ర ఆర్గనైజేషన్ నుండి విచ్చేసిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్, విజయవాడ తిలక్ హోటల్స్ అసోసియేషన్ నుండి పీఏజి, నాయుడు, అజంతా హరి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన శేఖర్ ఫుడ్ వరల్డ్ పి.వి శేఖర్, సెక్రటరీగా ఆర్యభవన్ వెంకట సుబ్రహ్మణ్యం, ట్రెజరర్‌గా వల్లంశెట్టి నాగరాజు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీగా వర్మ చిన్న, వైస్ ప్రెసిడెంట్‌గా కోటిలింగం, రంగారావు, శ్రీనివాసరావు, రఘునాథ్, మల్లికార్జున, జాయింట్ సెక్రటరీగా సతీష్ కుమార్ మధు అనిల్ శ్రీనివాసులు, ఈసీ మెంబర్స్‌గా సత్యం పెద్ద ఏడుకొండలు, వాసు, నారాయణ విల్సన్ వారిచే ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఏఎంసీ చైర్మన్, రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన అసోసియేషన్ సభ్యులను నూతనంగా ఎన్నిక కాబడిన ప్రకాశం క్యాటరర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని అభినందించారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

**మొదటి పేజీ తరువాయి** చర్యలను వివరించారు. చదువే సమాజ ప్రగతికి మూలమని, ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో గ్రంథాలయాలు జ్ఞానకేంద్రాలుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత, పోటీ పరీక్షల అభ్యర్థులకు గ్రంథాలయాలు దిశానిర్దేశం చేసే వేదికలుగా నిలవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే గ్రంథాలయ వ్యవస్థను పునరుజ్జీవింపజేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, విజ్ఞానాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లే ప్రధాన వేదికలుగా గ్రంథాలయాలు నిలవాలని కోరారు. ఒంగోలు ఎమ్యెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లా డుతూ ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థకు నూతన చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన ముప్పవరపు సుచిత్ర వీరయ్యచౌదరికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయాలు విద్యార్థులు, యువతకు భవిష్యత్‌కు బాటలు వేసే జ్ఞాన కేంద్రాలుగా మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. నూతన చైర్‌పర్సన్‌గా సుచిత్ర వీరయ్య చౌదరి తీసుకునే ప్రతి కార్యక్రమా నికి తన పూర్తి మద్దతు ఉంటుందని, గ్రంథాలయాల అభివృద్ధి విష యంలో ఎలాంటి లోటు రాకుండా చూసుకుంటామని స్పష్టం చేశారు. జిలా పార్టీ అద్య క్షులు, కనిగిరి ఎమ్యెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ జిల్లాలో



గ్రంథాలయ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. నూతన చైర్‌పర్సన్ సుచిత్ర వీరయ్య చౌదరి నాయకత్వంలో గ్రంథాలయ సంస్థ మరింత చురుగ్గా పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కోటేశ్వ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని, ఆధునిక వసతులు, డిజిటల్ లైబ్రరీలు, ఈ-రిసోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు రాష్ట్ర స్థాయి నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. నూతన చైర్‌పర్సన్ సుచిత్ర వీరయ్యచౌదరి మాట్లాడుతూ తనపై పార్టీ, ప్రభుత్వం ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్య, విజ్ఞాన వికాసానికి గ్రంథాలయాలు కీలకమైన వేదిక లని, వాటిని మరింత ప్రజలకు చేరువ చేసే బాధ్యత తనపై ఉందన్నారు. జిల్లాలోని విద్యార్థులు, యువతకు గ్రంథాలయాలు నిజమైన జ్ఞాన కేంద్రాలుగా మారేలా పనిచేస్తానని, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రంథాలయ సిబ్బంది సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని ఆమె స్పష్టం చేశారు. హత్యకు గురైన తన భర్త వీరయ్య చౌదరి ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని భావోద్వేగంగా తెలిపారు. ప్రజల విద్యా, విజ్ఞాన వికాసమే తన భర్త ఆశయమని, అదే మార్గంలో ముందుకు సాగుతూ గ్రంథాలయాలను మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, గిద్దలూరు, సంతనూతలపాడు ఎమ్యెల్యేలు అశోక్ రెడ్డి, విజయకుమర్, మారిటోరియం బోర్డు చైర్మెన్ దామచర్ల సత్య, ఉడా చైర్మెన్ రియాజ్, యర్రగొండపాలెం ఇంచార్జీ ఎరిక్షన్బాబు, ప్రజా ప్రతినిధులు, పార్టీ జిల్లా నాయకత్వం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన సుచిత్ర వీరయ్య చౌదరికి శుభాకాంక్షలు తెలియజేశారు.






# టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని టిట్కో గృహాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి లబ్దిదారులకు గృహాలను పంపిణి చేసి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చాలని టిట్కో ఇళ్ళ సాధన సమితి అధ్యక్షులు పి. సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక తాలూకా కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన లబ్దిదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 8 సంవత్సరాల క్రితం టిట్కో గృహాలను నిర్మించి పేదల సొంత ఇంటి కల సాకారం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో పేదలు ఎంతో ఆశతో టిట్కో ఇంటి కోసం ధరకాస్తులు చేసుకుని లబ్దిదారుని వాట ధనం చెల్లించడం జరిగిందని ఆయన చెప్పారు. దరిమిల వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ లబ్దిదారుల పేరుతో బ్యాంకు నుంచి రుణాలను తీసుకుని ఆరు సంవత్సరాలు గడుస్తున్న గృహ నిర్మాణ పనులు పూర్తి కాక పోవడంతో బ్యాంకు నుంచి పొందిన అప్పుకు లబ్దిదారుని వాట ధనం చెల్లించేందుకు చేసిన అప్పులకు వడ్డి చెల్లించలేక అనేక కష్టాలు పడుతున్నారని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం టిట్కో గృహాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి లబ్దిదారులకు గృహాలను పంపిణి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సాధన సమితి కార్యదర్శి జానం మురళీ కృష్ణ, సహాయ కార్యదర్శి కొడాలి సాంబశివరావు, ఉపాధ్యక్షులు గోగినేని చంద్రశేఖరరావు, శాసన పాములు, జాలయ్య, షేక్ ఖాధర్ వలి, పి. నాగాంజనేయులు, గొట్టుముక్కల బాలాజీ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ ఓటర్స్ డేని విజయవంతం చేయండి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఏవియస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ అధికారులకు ఈ నెల 25న నిర్వహించనున్న 'నేషనల్ ఓటర్స్ డే (NVD) కార్యక్రమాన్ని మండలం లోని అన్ని బూత్ లలో ఏవిధంగా నిర్వహించాలో శిక్షణ నిచ్చారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకూ విద్యార్థినీ విద్యార్థులకు "నా భారతదేశం, నా ఓటు హక్కు " అనే అంశం పై వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించి, ప్రధమ ద్వితీయ మరియు తృతీయ విజేతలుకు బహుమతులు అందజేయాలని సూచించారు. ప్రతి బి.ఎల్.ఓ పరిధిలో కొత్తగా నమోదైన ఓట ఓర్లకుఓటరు ఐడి కార్డులు అందజేసి, ఓటు హక్కు యొక్క విలువ ప్రాధాన్యతలపై అవగాహన కలిగించాలని ఆదేశించారు. నేషనల్ ఓటర్స్‌డే కార్యక్రమ నిర్వహణను పండుగ వాతావరణంలో జరపాలని గ్రామ పెద్దలను, యువకులను కలుపుకొని ర్యాలీ నిర్వహించాలనీ తహశీల్ధారు కోరారు.



## చీరాలలో ప్రజాదర్బార్

చీరాల, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో జరిగింది. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పి4 సిబ్బంది, పార్టీ నాయకులు ప్రజల నుంచి వినతుల అర్జీలను స్వీకరిం చారు. మొత్తం 65కు పైగా అర్జీలు అందగా, వీటిలో ఇంటి నిర్మాణాలు మరియు ఇంటి స్థలాల కోసం 35, పింఛన్ల కోసం 25, ఇతర సమస్యలపై 5 అర్జీలు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతువరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, పట్టణ మహి ళా అధ్యక్షురాలు దర్శి నాగేంద్ర మణి, జనసేన నాయకులు, కూటమి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యంపై పాడి రైతులకు అవగాహన




బాపట్ల, మేజర్‌న్యూస్: పశు ఆరోగ్యం పై పాడి రైతులందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి వేణుగోపాల్ తెలిపారు. మండలంలోని ఈతేరు గ్రామంలో శుక్రవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాడి రైతులందరూ పశు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పశువులు వ్యాధిబారిన పడకుండా జాగ్రత్త వహిం చాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను రైతులకు వివరించారు. ఈ శిబిర ంలో పశు వైద్యాధికారి డాక్టర్ రేచల్ దివ్య గేదె లకు గర్భ కోస, సాధారణ వ్యాధులకు చికిత్స అందించారు , దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ మరియు గొర్రెలు బొబ్బరోగం బారిన పడకుండా టీకాలు వేశారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ దమ్ము మార్తమ్మ, బాపట్ల రూరల్ టిడిపి అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, బాపట్ల మండలం టిడిపి మహిళా అధ్యక్షురాలు కాగిత నాగభూషణ కుమారి, టిడిపి సీనియర్ నాయకులు మన్నెం సాంబశివరావు, పశు వైద్య సిబ్బంది కె ఎస్ ఆర్ కె ప్రసాద్, పి వెంకటేశ్వరరావు, నాగరాజు, వెన్నెల, నరేంద్ర, చరిత తదితరులు పాల్గొన్నారు.




## మహిళా కార్మికులకు శక్తి టీం అవగాహన

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో శక్తి టీం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. శక్తి టీం సభ్యులు లేడీ కానిస్టేబుల్స్ సిహెచ్. సునీత, బి. ధనలక్ష్మి చీరాల పేరాల సెంటర్‌లో మున్సిపాలిటీ మహిళా కార్మికులకు భద్రత, దొంగతనాల నివారణ, శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాలు మరియు ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కార్మికులు శక్తి టీంకు కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం



బాపట్ల, మేజర్‌న్యూస్: సమాజ ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా శ్రీ భావపురి బ్రాహ్మణ సమాఖ్య, బాపట్ల వారి ఆధ్వర్యంలో అపోలో స్పెక్ట్రా హాస్పిటల్స్ చీరాల వారి సహకారంతో బాపట్ల పట్టణంలో భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ భావపురి బ్రాహ్మణ సమైక్య తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరం శ్రీ భావపురి బ్రాహ్మణ సదన్, సూర్యలంక రోడ్, ఈనెల25న ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు.ఈ వైద్య శిబిరాన్ని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ జనరల్ సర్జరీ,పీడియాట్రిక్స్ ఆర్థోపెడిక్స్,న్యూరాలజీ, డెంటల్‌అదనంగా, లిపిడ్ ప్రొఫైల్, RBS, హీమోగ్లోబిన్, ECG, పాప్‌స్మియర్, బీపీ వంటి అన్ని రకాల రక్త ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించబడతాయి.సాధారణంగా సుమారు రూ. 5,000/- విలువైన వైద్య పరీక్షలు ఈ శిబిరంలో పూర్తిగా ఉచితంగా నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సదావకాశాన్ని బాపట్ల పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కొడవలివారిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చితపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 19, 20 తేదీల్లో అంతర్జాతీయ వెబినార్

నగరం, మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణకు, నూతన ఆవిష్కరణలకు పర్యావరణ శాస్త్రంలో మేథోసంపత్తి హక్కులు ఎంతో కీలకమని, వాతావరణానికి హానికలిగించని సాంకేతికతలను, ఉత్పత్తులను రక్షించేందుకు ఎంతో ఉపయోగపడతాయని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. శుక్రవారం ఆయన తన ఛాంబర్‌లో ఫిబ్రవరి 19, 20 తేదీల్లో కళాశాలలో వాతావరణ శాస్త్రంలో మేథో సంపత్తి హక్కులు అంతర్జాతీయ వెబినార్ నిర్వహించే బ్రోచర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ కైకలూరు వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, స్థానిక కళాశాల కెమిస్ట్రీ, జూవాలజీ, ఫిజిక్స్, ఐక్యూఏసీ విభాగాలు సంయుక్తంగా నిర్వహించే ఈ వెబినార్ ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, ఆయా శాఖల అధిపతులు డాక్టర్ పి. శ్రీనివాసరావు, ఎస్. శ్రీనివాసరావు, డాక్టర్ కె. సురేష్ బాబు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కె. ప్రసన్నబాబు, కార్యాలయ సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ బాబు జన్మదిన వేడుకలు



పర్చూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదినోత్సవం ను పురస్కరించుకొని టిడిపి పర్చూరు టౌన్ పర్చూరు టిడిపి మండల పార్టీ తరపున ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమం ఏపీ ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ శంషుద్దీన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మానం హరిబాబు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ శంషుద్దీన్ మాట్లాడుతూ ప్రజాసేవ ప్రతిక్షణం ఆలోచనగా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా నారా లోకేష్ బాబు ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తూనే విద్యాశాఖ మంత్రిగా విద్యా టెక్నాలజీని జోడిస్తూ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టాడని అన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధి ని ఏర్పాటు చేసి అందరి కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి నారా లోకేష్ బాబు అని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. టిడిపి టౌన్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, తెలుగు యువత తులసి శ్రీనివాసరావు, తంగెళ్ల మల్లికార్జునరావు, కొండ్రగంటి శివ, పటాన్ సమీర్, షేక్ గౌస్, సురేష్ తదితరు పాల్గొన్నారు.

## నేతాజీ జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల: చీరాల N.R.Ê P.వీ. హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు, సాయుధ పోరాట వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం 60 మంది పేదవారికి దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.అలాగే హైస్కూల్‌లోని 80 మంది 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణతో పాటు చారగుళ్ల గురుప్రసాద్, నారాయణమూర్తి, శీరాం రమేష్, డా. దేగల శ్రీనివాస్, మద్దుల నాగేశ్వరరావు, వీరాంజనేయులు, రమణారావు, సుధాకరరావు, చెంగలరాయుడు, రామబ్రహ్మం, నారాయణరావు, ఉమా మహేశ్వరరావు తదితరులు మరియు ఓల్డ్ స్టూడెంట్స్ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# పార్లమెంటు అభివృద్ధికి విశేష కృషి: ఎంపి టి.కృష్ణప్రసాద్

సూర్యప్రతినిధి, బాపట్ల

జిల్లా కలెక్టరేట్ న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జాయింట్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ఒంగోలు, గుంటూరు జడ్పీ సీఈఓ ల తో కలసి జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం, పార్లమెంట్ సభ్యులు మరియు లోక సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ అధ్యక్షత న నిర్వహించారు. ఈ సమావేశంలో యం.పి మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఆరు వందల కోట్ల తో రైల్వే లైన్ న్లు, పాటుగా గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల అభివృద్ధి




చేయడంజరుగుతుందని, జిల్లాలో బీచ్ ల అభివృద్ధి పనుల కోసం వంద కోట్లు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, సూర్యలంక బీచ్ నందు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. బీచులు అభివృద్ధి చేయడం తో తెలుగు రాష్ట్రాల నుండి జిల్లా లోని బీచ్ లకు అధిక సంఖ్య లో పర్యాటకులు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ సంస్థ, డిఆర్డీవి శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమము పై సమీక్ష జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పి డి విజయలక్ష్మి, డి యం &హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పద్మావతి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఎస్ ఈ.ఆనంతరాజు, సి పి ఓ.వి.ఎస్.రాజు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పి డి రాధామాదవి, డి ఈ ఓ. శ్రీనివాస్, జిల్లా గనులు భూగర్భ శాఖ డి డి రామచంద్ర, డి ఆర్డీవ పిడి సింగయ్య, ఆర్టీసీ డియం.విమల వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టి హాస్టల్లో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు స్టూవర్టుపురం ST హాస్టల్‌లో శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజును లోక్ సభ ప్యానల్ స్పీకర్,పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ బాపట్ల మండలం, స్టూవర్టుపురం గ్రామంలోని వా హాస్టల్‌లో విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ విద్యార్థులతో కలిసి నారా లోకేష్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, సాదు నాగేశ్వరావు, భోగిరి రామారావు, నాగేష్, భోగిరి పృథ్వీ రాజ్, ఇతర కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## స్వతంత్ర సేనాని నేతాజీ

బాపట్ల, మేజర్ న్యూస్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో బాపట్ల మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ దేశ విదేశాల మద్దతు కూడగట్టి భారతమాత దాస్య విముక్తికి పోరాటం చేశారు, వారు అనేక దేశాలు సందర్శించి అహర్నిశలు స్వాతంత్రం కోసం అహర్నిశలు పాటుపడ్డారు అని గుర్తు చేశారు. కార్యక్రమంలో కుల నిర్మూలన సంఘం నాయకులు చారువాక న్యాయవాదిట్టి భాస్కర్ రావు శ్యామ్ సురేష్ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## సెయింట్ ఆన్స్‌లో కేశవ్ ఇన్‌కుబేషన్ సెంటర్

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో కేశవ్ ఇన్‌కుబేషన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ ఇన్‌కుబేషన్ సెంటర్‌ను నాళం కేశవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. జగదీశ్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రియల్ టైం అప్లికేష న్స్‌పై అవగాహన కల్పిస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీటీ ప్రాజెక్టులపై ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నట్లు నాళం కేశవ్ వివరించారు. రియల్ టైం అప్లికేషన్స్‌పై విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసినట్లు సీఎస్ఈ విభాగాధిపతి డా. పి. హరిణి తెలిపారు. వివిధ విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని నాళం కేశవ్‌కు అభినందనలు తెలిపారు.

## బాల్య వివాహాలు నిర్మూలనకు కృషి చేయాలి: సూపర్వైజర్

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బాల వివాహాల నిర్మూలనకు ప్రజలు అధికారులు అందరూ కలసి కృషి చేయాలని మోపర్రు సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మోపర్రు అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలనపై తల్లులకు అవగాహన సదస్సును నిర్వహించారు. సమావేశంలో సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలపై పనులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లిదండ్రులు అధ్యాపకులు ఆడపిల్లలకు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహాల రహిత జిల్లాగా ఆవిష్కృతం కావాలని అన్నారు.బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజలు అధికారులు భాగస్వాములు కావాలన్నారు. పాల్యవివాహాల వలన కలిగే అనర్థాలను



తల్లిదండ్రులకు వివరించాలన్నారు. పాలవివాహాలు లేని సమాజపు పురోగతికి సాధిస్తుందని అన్నారు.ఐసిడిఎస్ అండ్ ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్న 100 రోజుల ప్రచార కార్యక్రమాలను బాల్య వివాహాల నిర్మూలనపై తల్లులకు అంగన్వాడి కార్యకర్తలు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ముందుగా గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలు తమల ద్వారా ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో తల్లులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకోవాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఓటు హక్కును ప్రతి ఓటరు వినియోగించుకోవాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో తన సిబ్బందితో కలిసి ఓటు హక్కు వినియోగించుకునే అంశాలపై సమావేశం నిర్వహించారు. భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యం సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంతత ఎన్నికలలో ప్రభావాన్ని నిలబెడతామని మతం, జాతి, కులం, వర్గం, భాష, లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేయుచున్నాను అని నిజాంపట్నం ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించి తన కార్యాలయ అధికారులతో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎన్ .కుమార్ స్వామి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, పంచాయతీ కార్యదర్శి మోదీ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, సుమన్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం ఉన్నత పాఠశాల, కడవకుదురు ఉన్నత పాఠశాలల యందు 134 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందించారు. ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాస్ రెడ్డి మరియు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మరియు కొత్తపాలెం సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డి సంయుక్తంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని విద్యార్థులు అత్యధిక మార్కుల సాధించాలని ఆకాంక్షించారు. బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ జగతి పబ్లికేషన్ ముద్రించి న ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. చిన్నగంజాం హైస్కూల్లో 101 విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. అనంతరం కడవకుదురు హైస్కూల్లో 33 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ప్రధానోపాధ్యాయుడు కుర్రా రామారావు, సర్పంచ్ గొల్లమూ రి శివకుమారి, విద్యా కమిటీ చైర్మన్ గొల్లమూరి రామకృష్ణారెడ్డి లో సంయుక్తంగా మెటీరియల్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నగంజాం ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు సుద్దపల్లి నరసింహారావు, ఉపాధ్యాయులు, కడవకుదురు గణిత ఉపాధ్యాయుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నేతలకు నేత నేతాజీ: బండారు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:యువతకు ఆదర్శవంతుడైన నేతాజీ నేతలకే నేత అని బండారు శ్రీనివాసరావు అన్నారు. వివేకానంద విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో భట్టిప్రోలు లోని స్ఫూర్తి స్థల్(మినీ ట్యాంక్ బండ్)వద్ద సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ 1897 జనవరి 23వ తేదీన జానకినాథ్ బోస్,ప్రభావతి దంపతులకు కుటుంబంలో పుట్టిన నేతాజీ మంచి సివిల్ సర్వీసెస్ చదివి ఉద్యోగం చేయకుండా స్వాతంత్ర సమరం లో పాల్గొన్నారన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ సైన్యాన్ని తయారుచేసి ధైర్యంగా బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రావూరి సత్యనారాయణమూర్తి,చందలూరి రామ కోటేశ్వరరావు,జంజనం హేమశంకరరావు,పొన్నపల్లి సత్యనారాయణ,క్రావ రవికుమార్,నాగ రమేష్,చన్న ఉమామహేశ్వరరావు,కటకం సాంబశివరావు,వంగర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణ ంలో పారిశుద్ధ్య మెరుగుదలకు మరింత కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు తెలిపారు శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య కార్మికులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డులో ప్రతిరోజు రహదారుల శుభ్రంతోపాటు మురుగు కాలువలు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ చల్లుతూ దోమల నివారణకు దోమల పొగ ద్వారా పట్టణంలో దోమలు పెరగకుండా నియంత్రిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ



మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు సోదరులు అనగాని శివప్రసాద్ సలహాల తో పట్టణంలో ప్రతి వార్డులో పారిశుధ్యశ్రీ పట్ల నిరంతర పర్యవేక్షణ తో పారిశుద్ధ్య సమస్యలకు చెక్ పెడుతున్నామని కమిషనర్ తెలిపారు. పట్టణ ప్రజలు పురపాలక సంఘ అధికారులు సూచించిన ప్రదేశంలోని చెత్త వేయడం వల్ల దాన్ని తీసివేయడానికి సులభతరంగా ఉంటుందని అదేవిధంగా తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా వేయాలని తెలిపారు వార్డులోకి వస్తున్న చెత్త బండిలో తమ చెత్తను వేసి పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. వ్యర్థాలను మురుగు కాలువలో వేయడం వల్ల మురుగునీరుపారుదల కాక దోమలు ఉధృతంగా పెరుగుతాయని తద్వారా విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంది కనుక చెత్తను మురుగు కాలువలో వేయకుండా అధికారులు సూచించిన ప్రదేశంలో వేయాలని తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి వార్డులో చెత్తా చెదారంతో పాటు మురుగునీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. రహదారులు డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ వేయాలన్నారు.

# మహిళలు భారీ శ్రామికవేత్తలుగా మారాలి: ఏపీఎం రాజారావు




బల్లికురవ, మేజర్‌న్యూస్: భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మహిళా పారిశ్రామిక ప్రగతి ప్రత్యేక భూమిక పోషించనుందని ఏపీఎం రాజారావు అన్నారు. శుక్రవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో పొదుపు మహిళల శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. పొదుపు సంఘాల మహిళలు స్వయం ఉపాధి ద్వారా అత్యున్నత పారిశ్రామి కవేత్తలుగా మారాలన్నారు. మహిళల ఆర్థిక స్వావ లంబన కోసం మహాకూటమి ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అందజేస్తుందన్నారు. మహిళా సంఘాల లోని వ్యాపారాల ద్వారా రాష్ట్రంలో లక్షలాది మందికి ఉపాధి మార్గాలు మెరుగుపడుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న పథకాలను సద్వినియోగం .ప్రతి సభ్యురాలు ఏదో ఒక జీవనోపాధి ఏర్పాటు చేసుకొని ఆదాయం మెరుగు పడేలా చూడాలని, తద్వారా వ్యాపారాలను వృద్ధి చేసుకుంటూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. మునగ తోటలు పెంపకం, కోరమేను పిల్లల పెంపకం, షెడ్ నెట్స్, వ్యవసాయ పరికరాలు, కోళ్ల పెంపకంలాంటి చిన్న పరిశ్రమల ఏర్పాటుకు పొదుపు సంఘాలకు నూరు శాతం అవకా శాలు ఉన్నాయన్నారు. స్త్రీ, పురుషులు మధ్య ఎటువంటి బేధం లేకుండా సమానంగా చూడాలని,మహిళలో రక్త హీనతలేకుండా పోషక ఆహారం తీసుకోవాలని వివరించారు. మన డబ్బులు మన లెక్కలుయాప్ ద్వారా పొదుపు సంఘాల సొమ్ములో పారదర్శకత ఏర్పడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు పేరయ్య, ప్రమీల, డేవిడ్, ఫార్మర్ మిత్ర అంజయ్య, మహిళా సమాఖ్య అధ్యకురాలు కె..రమాదేవి, నాగమల్లేశ్వరి, అంకిత పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## తూమాడులో పశు వైద్య శిబిరం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని తూమాడు గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు జరుగుమల్లి పశు వైద్యాధికారిణి జె.శ్రావణి పేర్కొన్నారు. ఈ శిబిరంలో పశు పోషక పశువులకు పలు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. గొర్రెలకు మేకలకు గేదెలకు, దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ టిడిపి నాయకులు తోక వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.



## సర్పంచ్ యోహాోను నేతృత్వంలో లోకేష్ జన్మదిన వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పాలేటిపాడు సర్పంచ్ కాకర్లమూడి యోహాను ఆధ్వర్యంలో టంగుటూరులో లోకేష్ జన్మదిన వేడుకలు జరిగినవి. ఈ సందర్భంగా బర్తడే కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యోహాను, సినీ రచయిత బినిడి కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ రాష్ట్రంలో విద్య శాఖలో పలు మార్పులు తీసుకొచ్చి విద్యార్థులకు బంగారు భవిష్య త్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో గొప్ప నాయకుడిగా ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మక్కెన శ్రీనివాసరావు, మేడికొండ సింగయ్య, పిడికిటి యలమంద, నరసాని వెంకయ్య పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, మండల టిడిపి అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, మాజీ మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్ బర్త్ డే కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి లోకేష్ పార్టీ కష్ట కాలంలో యువగళము పాదయాత్ర చేసి పార్టీ ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, ఎస్సీ నాయకులు ధర్నాసి బ్రహ్మానందం, అనంతవరం ఉపసర్పంచ్ కసుకుర్తి భాస్కర్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని మెయిన్ బస్టాండ్ సెంటర్లో శుక్రవారం రాత్రి 8 గంటలకు జరిగింది.భట్టిప్రోలు ఎస్ ఐ.ఎం శివ య్య తెలిపిన వివరాల ప్రకారం భట్టిప్రోలు గ్రామానికి చెందిన కుక్కల శ్రీను భార్య మున్నంగి రాజకుమారి(37) బస్టాండ్ సెంటర్ నుండి వెల్లటూరు వెళ్లే మార్గంలో పయనిస్తున్న నేపథ్యంలో ఈ సంఘటన జరిగింది.భార్యా భర్తలు ఇరువురు రోడ్డు మార్గంలో బస్టాండ్ సెంటర్ నుండి క్రీస్తు భవన్ వైపుకు నడిచి వస్తున్న నేపథ్యంలో ,చెరుకుపల్లి నుండి కృష్ణ నది వరకు ఇసుక లోడు చేసుకునే నిమిత్తం వెళుతున్న ఏపీ 39 టి యు 2689 నెంబర్ గల టిప్పర్ వెనుకవైపు నుండి ఢీకొట్టింది.ఈ ప్రమా దంలో మృతురాలి తల నుజ్జునుజై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.ఈ మేరకు భర్త శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేర ఎస్ ఐ.ఎం శివయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతురాలి శవానికి శవపంచనామా నిర్వహించి పోస్టుమా ర్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించనున్నట్లు ఎస్ఐ శివయ్య తెలిపారు.

## వేటపాలెం గర్ల్స్ హైస్కూల్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి




వేటపాలెం, మేజర్‌న్యూస్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపా ధ్యాయులు దేవరకొండ. సరోజిని తెలి యజేశారు. ముందుగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలతో, పూలతో అంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 48 మంది విద్యార్థులు పాల్గొనగా యు. సతీష్, కె. తేజేశ్వర్, యు. వేదనవ్య, బి. భానుతేజారెడ్డి, బి. సంకేత్ కుమార్, పి. కుమార మణికంఠ గ్రూపు ప్రథమ స్థానాన్ని, డి. అనుదీపక్, షేక్. సమీరా, వై. లాస్య ప్రియ, షేక్. ఆఫ్రిన్, షేక్. ఇమ్రాన్, డి. మౌనిక గ్రూపు ద్వితీయ స్థానాన్ని, షేక్. మోసినన, పి. లీలా ఈశ్వర్, జి. హేమశ్రీ, జి. పవన్ గణేష్, పి. సాయి సందీప్, వి. సుదీప్తా గ్రూపు తృతీయ స్థానాన్ని పొందారు. వీరికి 'క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ క్లబ్' తరపున యు. వేణుగోపాల్ బహుమతులు స్పాన్సర్ చేసి, అందచేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ కె. సోమశేఖర్, ఏ. వి. సుబ్బారావు, ఏ. సుజాత, వి. జయంతి, ఎల్. అంజమ్మ, బి.వి. కృష్ణమూర్తి, జె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## లాడ్జిలో యువకుడి ఆత్మహత్య



రేపల్లె , మేజర్‌న్యూస్: భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు కారణంగా యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మధ్యాహ్నం పట్నంలో చోటుచేసుకుంది పోలీసులు కథనం ప్రకారం నగరం మండలం చిన్నమట్లపూడి గ్రామానికి చెందిన శ్రీకాంత్ హైదరాబాదులో ప్రైవేటు కంపెనీలో జాబ్ చేస్తున్నాడు ఇటీవల వివాహం అయింది భార్యాభర్తల మధ్య తరచూ తరచూ మనస్పర్ధలు ఉండడంతో తీవ్ర మన స్థాపానికి గురైన సదరు శ్రీకాంత్ పట్నంలోని ఆర్ అండ్ బి అతిధి గృహం ఎదురుగా ఉన్న పద్మావతి లాడ్జిలో రూము తీసుకుని మద్యం సేవించి అందులో పురుగు మందు కలుపుకొని త్రాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు మధ్యాహ్న సమయంలో లాడ్జిలోని రూమ్ బాయ్స్ తలుపు వేసి ఉండడానికి గమనించి తలుపు కొట్టినప్పటికీ తీయకపోవడంతో అను మానం తో రూమ్ ఓపెన్ చేయడంతో సదరు యువకుడు రూములో ఆత్మహత్య చేసుకుని సరిపోయినట్లు గమనించి ఆ యువకుడిని లాడ్జీ రూమ్ లో నుండి బయటకు తీసుకువచ్చి వెంట నే రేపల్లె పోలీస్ వారికి సమాచారం ఇవ్వటంతో సిఐ మల్లికార్జునరావు ఆదేశాల మేరకు పట్టణ ఎస్ఐ రాజశేఖర్ సదరు లాడ్జికి వెళ్లి ఆత్మహత్య కు పాల్పడిన యువకుడు సమాచారాన్ని సేకరించి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు ఆత్మహత్యకు గల కారణా లు దర్యాప్తులో తేలుతాయని ఆయన తెలిపారు భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలే ఆత్మహ త్యకు కారణమని పోలీసులు భావిస్తున్నా రు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## భక్తితో సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని మాతా కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు వసంత పంచమి సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే సరస్వతి అమ్మవారికి తిరుమల తిరుపతి దేవస్థానం మండల ధర్మచారి బూ ర్లే అరుణకుమారి పూజ చేయించి అమ్మవారి యొక్క విశిష్టతను తెలియజేశారు.ప్రతి ఒక్క విద్యార్థి చదువుల తల్లి సరస్వతి ఆశీర్వచనంతో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్త వెంకట నాగ రవితేజ,దీపిక,రమేష్ బాబు, కృష్ణకుమారి, మరియు ఉపాధ్యాయ ని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఇంకొల్లు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకు వెళుతున్నారని పర్చూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుంజి వెంకట్రావు కొనియాడారు. ఒకరికి ఒకరు కేక్ తినిపించుకొని వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఇంకొల్లు సొసైటి అధ్యక్షులు కరి శ్రీనివాసరావు, పాలేరు రామకృష్ణ, షేక్ రఫి, షేక్ మస్తాన్‌బాబా, సుబ్బారావు, వెంకట్రావు, సురేష్, మధు, మార్కు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిసి రోడ్డుకు శంకుస్థాపన



నిజాంపట్నం, మేజర్ న్యూస్: గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడంలో కూటమి ప్రభుత్వం తోనే సాధ్యపడుతుందని టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండలములోని అడవులదీవి పంచాయతీ పరిధిలో నూతన సీసీ రోడ్డుకు ఎం జి ఎస్ ఆర్ ఈజిఎస్ గ్రాండ్ ద్వారా 35 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు శివప్రసాద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంతాలలో ఉన్న గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇప్పటివరకు మండలంలో అనేక గ్రామాలలో నూతన సిసి రోడ్లను నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ జనసేన పిఓసి మత్తి భాస్కరరావు, టిడిపి మండల ఉపాధ్యక్షులు సొంటి శ్రీనివాసరావు, మోర్ల రాంప్రసాద్, ఏపీ సిపిఎస్ అధ్యక్షులు నరేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో రాష్ట్ర విద్యాశాఖ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి యువ నాయకులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా వెంకట్రావు మండల ప్రధాన కార్యదర్శి డి.రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు, ఎన్.మల్లి మార్టూరు టౌన్ జనరల్ సెక్రటరీ పి.అరుణ్ కుమార్, 20వ ఇంచార్జ్ వెంకయ్య ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

## టెన్త్ విద్యార్థుల వంద రోజుల యాక్షన్ ప్రణాళికను తహసీల్దార్ పరిశీలన



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని ఎనిక పాడు హైస్కూల్లో శుక్రవారం పదవ తరగతి విద్యార్థుల 100 రోజులు యాక్షన్ ప్రణాళికను తాహసిల్దార్ ఎస్.ఎల్. నారా యణరెడ్డి పరిశీలించారు. ముఖ్యంగా శుక్రవారం జరు గుతున్న సోషల్ స్లిప్ టెస్ట్‌ను తాహసిల్దార్ నారాయణరెడ్డి ఈ సందర్భంగా క్షుణ్ణంగా పరిశీలన చేశారు. విద్యార్థుల రైజింగ్ స్టార్, షైనింగ్ స్టార్ ప్రోగ్రెస్‌ను ఆయన పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులకు మంచి గ్రేడులతోపాటు నూరు శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు నడుం బిగించాలని తహసిల్దార్ నారా యణరెడ్డి సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యను ఆయన పరి శీలించారు. పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆయన సమీక్షించారు. ఈకార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌యం బి.పుల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల, జై కిసాన్ స్థూపానికి ఎమ్మెల్యే ముత్తుముల లక్ష విరాళం




రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఆకవీడు గ్రామంలో మాజీ సైనికుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మాజీ సైనికుల, జై కిసాన్ స్థూప నిర్మాణానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తన వంతు సహకారంగా లక్ష రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. ఈ నగదును శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ సైనికు లకు ఎమ్మెల్యే అందచేశారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు ఎమ్మెల్యేకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైల డుగు బాలయ్య, మాజీసైనికులు రామకృష్ణ, రామచంద్రారెడ్డి, ఆంజనేయులు, ప్రభుదాస్, పిచ్చయ్య, సుబ్బారెడ్డి, గువ్వా పిచ్చయ్య, విజయుడు పాల్గొన్నారు.

## 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ




కొత్తపట్నం, మేజర్‌న్యూస్:16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఉదయం మండల రెవెన్యూ కార్యాలయం నుండి ఎంపీడీవో శ్రీకృష్ణ అధ్యక్షతన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీకృష్ణ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరూ ఓటుకు అర్హులని లేనివారు ఓటు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్తపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఓటర్ల ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ శ్రీకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాలకృష్ణ మూర్తి డిప్యూటీ ఎంపీడీవో (జిఎస్‌డబ్ల్యూఎస్), మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఏపీవో తదితరులు హాజరైయ్యారు.

## సిఆర్‌పిలకు శిక్షణ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని డిఆర్‌డిఏ - వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో ఇ-నారీ, సి.ఆర్.పిలకు శిక్షణ కార్యక్రమం ఏపీఎం బి. నరేంద్ర కుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఉన్న సభ్యులు తీసుకున్న అప్పులు సక్రమంగా తిరిగి చెల్లించే అంశాలు గురించి ఒక్కో ఈ నారీ తమకు కేటాయించిన 10 గ్రూప్ లకు మన డబ్బులు - మన లెక్కలు యాప్ గురించి సభ్యులు అందరి దగ్గరికి వెళ్లి వారికి తెలియజేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇనారీలు, సీసీలు రామకృష్ణ, రమణమ్మ, అరుణ, కవిత, మేరీ, అకౌంటెంట్ కోటేశ్వరి, వి.ఓ.ఏలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు గంటల పాటు రోడ్డుపై మృతదేహం

**రెండో పట్టణ సీఐ, తహసిల్దార్ రంగప్రవేశం**

**గ్రామ సభ ద్వారా తీర్మానిస్తాం, ప్రశాంతంగా దహన సంస్కారాలు**

**ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం**





కొత్తపట్నం, మేజర్‌న్యూస్: స్మశానంలోనికి ధన సంస్కారాలను అనుమతించేది లేదని మృతదేహాన్ని రోడ్డుపై నాలుగు గంటలపాటు బలవంతంగా నిలిపివేశారు. దీనితో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చలరేగింది. విషయం తెలుసుకున్న రెండవ పట్టణ సిఐ మేడా శ్రీనివాసరావు కొత్తపట్నం తాసిల్దార్ రామానాయుడు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వివరాల్లోకి వెళితే ఈతముక్కల గ్రామంలో గౌడకులానికి పద్మశాలీలకు సర్వేనెంబర్ 456లో 9 ఎకరాల 28 సెంట్లు విస్తీర్ణం స్మశానానికి కలదు. కొన్ని సంవత్సరాల నుండి రెండు సామాజిక వర్గాలు అదే స్థలంలో దహన సంస్కారాలకు శవాల పూడికకు ఉపయోగించు కుంటున్నారు. గౌడ సామాజికవర్గానికి చెందిన చలపతిరావు అనే వ్యక్తి సర్వే నెంబర్ 456లో 9 ఎకరాల 28సెంట్లు తమ కులానికి వర్తించే విధంగా హైకోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చుకున్నారు. అయినా అప్పటి నుండి ఇది వర్గాలు అదే స్మశానంని ఉపయోగిస్తున్నారు. రావుల జాలయ్యగౌడ్ స్మశానంలోని మూడు ఎకరాలను వేరుశనగ పంట సాగు చేస్తున్నాడు. దానిని పద్మశాలీలకు చెందిన గూండా రాము అనే వ్యక్తి తాసిల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ సిబ్బంది వెళ్లి స్మశానంలో పొలం సాగు చేసుకోవడం మంచిది కాదని తక్షణమే నిలిపి వేయాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో గౌడ సామాజిక వర్గం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి పద్మ శాలీలకు చెందిన మృతదేహాలను స్మశానంలోనికి రానివ్వకూడదని నిర్ణయం తీసుకున్నారు. అయితే సురతాన్ని సరోజినమ్మ అనే ఆమె నిన్న మృతి చెందడం ఈరోజు దహన సంస్కారాలకు స్మశానంకు తీసుకొని రావడం జరిగింది. మాపై అర్జీలు పెట్టారని మేము ఎందుకు అనుమతిస్తామని గౌడ సామాజిక వర్గం మొత్తం కదిలి వచ్చి శవాన్ని ప్రచారంలోనికి వెళ్ళనివ్వకుండా అడ్డుకున్నారు. దాదాపు నాలుగు గంటల పాటు రోడ్డుపై శవం నిలిపివేశారు. రెండవ పట్టణ సిఐ శ్రీనివాసరావు తహసిల్దార్ రామానాయుడు చాకచక్యంగా వ్యవహరించి రెండు వర్గాలతో చర్చించి గ్రామ సభ నిర్వహించి నిర్ణయం తీసుకుంటామని అప్పటి వరకు ఎలాంటి ఆందోళనలు చేపట్టకూడదని హుకుం జారీ చేసి శవాన్ని పూడ్చివేతకు అనుమతింపజేశారు. కార్యక్రమంలో వీఆర్వో కిషోర్ బాలయ్య అనూప్ బాబు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## రైజ్‌లో 'శిక్షణతో భద్రత - సాంకేతికతతో పరివర్తన'పై అవగాహన సదస్సు



ఒంగోలు, మేజర్‌న్యూస్: 37వ జాతీయరోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా ఒంగోలు సమీపంలోని రైజ్ కాలేజీలో రవాణాశాఖ, ఎన్ఎస్-ఎస్ సంయుక్తముగా అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి జయ ప్రకాష్ (సహాయ మోటారు వాహనాల తనకి అధికారి) ముఖ్య వక్తగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రహ్ వీర్ - గుడ్ సమారిటన్ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే సహాయం చేసే వ్యక్తి సమాజానికి నిజమైన హీరో అని అన్నారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారిపై చట్టపరమైన ఇబ్బందులు ఉండవని, గుడ్ సమారిటన్ రక్షణ ఉందని ప్రజలు తెలుసుకోవాలని కోరారు. ఈ మార్గదర్శకాలు మినిస్ట్రీస్ ద్వారా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్ ద్వారా జారీ చేయబడ్డాయని గుర్తు చేశారు. ప్రజా రవాణాలో మహిళల భద్రత, రహ్ వీర్-గుడ్ సమారిటన్ భావన, హెల్మెట్, సీట్‌బెల్ట్ విని యోగంపై ప్రజలకు విజ్ఞప్తి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజా రవాణా వ్యవస్థలో మహిళల భద్రతను మరింత బలోపేతం చేయడం ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని సహాయ మోటారు వాహన తనిఖీ అధికారి జయ ప్రకాశ్ కంభంపాటి తెలిపారు. మహిళలు నిర్భయంగా ప్రయాణించే వాతావరణం ఏర్పడితేనే సమాజం సురక్షితంగా ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎవి భాస్కరరావు మాట్లాడుతూ రోడ్ రవాణా సంస్థ నిర్వహిస్తున్న ఈలాంటి కార్యక్రమాలు నేటి యువతరానికి ముఖ్యంగా మహాళలకు ఎంతగాను ఉపయోగకర ముగా ఉంటాయని, ఎన్నో ముఖ్యమైన విషయాలను విద్యార్థులు అడిగిన సందేహాలకు సమాదానాలు చెప్పిన జయ ప్రకాష్ కంభంపాటిని అభినందించారు.సందేశం 'మహిళలభద్రత - సమాజ భద్రత, హెల్మెట్ అండ్ సీట్ బెల్ట్ - ప్రాణరక్షణ కవచం. రహ్ వీర్ - ప్రతిఒక్కరూ హీరోనే." ఇలాంటి కార్య క్రమాలకు వేదికగా రైజ్ కళాశాలను ఎంచుకున్నందుకు కళాశాల గౌరవ చైర్మన్ ఇస్కాల రంగమ న్నారు. రాగ చీఫ్ అడ్వైజర్ సిద్దా ప్రవల్లిక రవాణా శాఖా వారికీ అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఏవి భాస్కర్ రావు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సంపత్ కుమార్, కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 20వ తేదీలోపు ఈ -పంట నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి

### జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 20వ తేదీ లోపు ఈ - పంట నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన జిల్లా వ్యవసాయ అధికారి యస్. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. మండలంలోని మంచికలపాడు గ్రామంలో రబీ సీజన్ 2025- 26 ఈ - పంట నమోదు కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈపంట నమోదు ప్రక్రియలో పూర్తి పారదర్శకతను మరియు రైతులసహభాగిత్వాన్ని వ్యవసాయ శాఖ అమలులోకి తీసుకు వచ్చిందని తెలియజేశారు. ఈ పంట నమోదు ప్రక్రియలో రైతులను భాగస్వామ్యం చేసే భాగంగా ఎస్ఎంఎస్ విధానాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని తప్పకుండా ఈ- పంట చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమశీలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ , గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## గీతాంజలిలో వసంత పంచమి సంబరాలు

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక గీతాంజలి పాఠశాలలో శ్రీ పంచమి సందర్భంగా సరస్వతి అమ్మవారికి డైరెక్టర్ దుర్గా ప్రసాద్, అలేఖ్య దంపతులు శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు . విద్యాదేవత అయిన శ్రీ సరస్వతి దేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు.విద్యార్థులు తమ పుస్తకాలు, సరస్వతి దేవికి అర్పించి ఆశీస్సులు కోరారు. అక్షరాభ్యాసం చేయడం ఎంతో శుభప్రదమని నమ్మకం. విద్య, సంగీతం, కళలకు శ్రీ పంచమి ప్రత్యేకమైన రోజు అని ఇలాంటి పండుగను గీతాంజలి విద్యాసంస్థల్లో సరస్వతి పూజ ఘనంగా జరగడం .విద్యార్థులకి అమ్మవారి ఆశీస్సులు అందించడం మాఅదృష్టంగా భావిస్తున్నామని పాఠశాల చైర్మన్ భాగ్యలక్ష్మి తెలియచేసారు. ఈ పండుగ మనలో జ్ఞానాభివృద్ధిని ప్రేరేపిస్తుందనీ విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని డైరెక్టర్ ఆర్ దుర్గాప్రసాద్ విద్యార్థులకు తెలియచేసారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే పండుగ అని,శ్రీ పంచమి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని డైరెక్టర్ ప్రజ్వల విద్యార్థులకి సూచించారు ఈ కార్యక్రమంలో సామూహిక అక్షరాభ్యాసం ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# యూరియా కావాలంటూ లారీని అడ్డుకున్న రైతులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో నాగార్జునసాగర్ ప్రధాన కాలువ ఆయకట్టు పరిధిలో గల విశ్వనాథపురం, వెల్లంపల్లి గొల్లపల్లి గ్రామాల రైతులు రబీ సీజన్లోవరి సాగును రెండో పంటగా సాగు చేస్తారు. వరిసాగు చేసుకునే రైతులకు తప్పనిసరిగా యూరియా అవసరము. ఈ నేపథ్యంలో త్రిపురాంతకం మండలంలోని రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుల కు అవసరమైన విత్తనాలు పోషక విలువలు కలిగిన ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయిస్తుంటారు. అయితే ఈ ఏడాది యూరియా కొంతమేర రైతులకు అవసరమైన మేరకు ప్రభుత్వం అందించలేకపోయి ంది. ప్రభుత్వము రైతుకు గిట్టుబాటు ధరకు



ఎరువులు సొసైటీల ద్వారా రైతు సేవ కేంద్రం ద్వారా ఇస్తున్నామని ప్రకటించింది. ఒకేసారి రైతులందరికీ యూరియా అవసరం కావడంతో కొందరి రైతులకు ప్రభుత్వ కేంద్రాల ద్వారా పొందలేకపోయారు. దీంతో రైతులు అధిక ధరలకు యూరియాను మరికొన్ని ఎరువులను ప్రైవేటు దుకాణాల్లో కొనుగోలు చేయ అవస్థలు పడ్డారు. ఈ క్రమంలో వెల్లంపల్లి సొసైటీలో దిగుమతి కావలసిన యూరియా లారీ విశ్వనాథపురం గ్రామానికి వచ్చింది. ఈ లారీ వచ్చిన విషయాన్ని తెలుసుకున్న విశ్వనా థపురం రైతులు అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు లారీలోని యూరియాను తమ గ్రామంలో రైతులకు అవసరం మేరకు అధిక బస్తాలు దించాలని రైతులు పట్టుబ ట్టారు. ఈ విష యంపై మండల వ్యవసాయ శాఖ అధికారి సంగ మేశ్వర్ రెడ్డిని విలేకరులుప్రశ్నించగా మండలంలోని రైతులకు యూరియా కొరత లేకు ండా అన్ని గ్రామాల రైతు సేవా కేంద్రాలకు యూరి యాను దిగుమతి చేశామని కేంద్రాల నుండి రైతులు యూరియా పొందువచ్చని ఆయన అన్నారు.



## కెజిబివిలో సుభాష్ చంద్రబోస్ జయంతి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: భారతస్వాతంత్ర్య సంగ్రామంలో సాయుధ పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను శు క్రవారం స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటంలో జైహింద్ నినాదంతో యువతలో దేశభక్తిని ప్రేరేపించి ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి బ్రిటీష్ పాల కులను ఎదిరించిన మహాయోధుడు అని ప్రజలు ప్రేమగా నేతాజీ అని పిలిచే వారని తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి స్వాతంత్ర్యం కోసం నిరంతరం శ్రమించిన సుభాష్ చంద్రబోస్ మరణం నేటికి మిస్టరీగా మిగిలిందని విద్యార్థినులు నేతాజీ ఆశయాలు పోరాటం స్ఫూర్తిగా తీసుకుని సమాజాభి వృద్ధికి కృషిచేయాలని అన్నారు. కెజిబివి సిబ్బంది, విద్యార్థినులు ఉన్నారు.



## చెట్టిచెర్లలో పశువైద్యశిబిరం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని చెట్టిచెర్ల గ్రామంలో శుక్రవారం పశువైద్య శిబిరం కార్యక్రమాన్ని పూసలపాడు పశువైద్యాధికారి డాక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో నాలుగు గేదెలకు ఇన్సూరెన్స్ చేయడంతో పాటు 100 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. అలాగే 2000 గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. గేదలకు చూడు పరీక్షలు నిర్వహించి అవసరమైన పశువుల యజమానులకు మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో పలు సచివాలయం పశువైద్యసిబ్బంది, గోపాలమిత్రలు, పశుపోషకులు పాల్గొన్నారు.

## ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచే నేత లోకేష్

అద్దంకి, మేజర్‌న్యూస్: నియోజక వర్గ అద్దంకి నియోజకవర్గ ప్రజల మన సులో చిరస్థాయిగా నిలిచే నేత విద్యాశా ఖామంత్రి నారా లోకేష్ అని మండల తెదేపా అధ్యక్షులు మానం మురళీమో హన్ దాసు అన్నారు. శింగరకొండ క్రీడాప్రాంగణం వద్ద మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల తెదేపా కార్యదర్శి గోగులమూడి రాజశేఖర్ అధ్యక్షత వహించారు. అసంబద్ధంగా జిల్లాల విభజన జరిపి, ప్రకాశం జిల్లా నుంచి అద్దంకిని వేరు చేసి బాపట్లలో కలిపిన సందర్భంలో నియోజ కవర్గం లోని ప్రజలంతా వ్యతిరేకించా రని ఈ సందర్భంగా పలువురు నేతలు అన్నారు. యువగళం పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు తిరిగి అద్దంకి నియోజ కవర్గాన్ని బాపట్ల నుంచి ప్రకాశంలో కలపడం లో మంత్రులు లోకేష్, గొట్టిపాటి రవికుమార్ పాత్ర ఎంతో ఉందన్నారు. నియోజకవర్గ అభివృ



ద్ధిలో మంత్రి రవికుమార్ కు అన్ని విధాలుగా అండగా ఉన్న లోకేష్ కు నియోజకవర్గ ప్రజలు బాసటగా నిలివాలన్నారు. అనంతరం ఎన్నెస్పీ కాలువకట్ట నిర్వాసితులు 163 మందికి బియ్యం, కందిపప్పు, కూరగాయ లతో కూడినని త్యావసర వస్తువుల్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ, ధూళిపాళ్ల వెంకటరత్నం, కాకాని అశోక్, మాగులూరి గోపాలకృష్ణ, పెంట్యాల రామాంజనేయులు, బిజెపి నాయకులు యలమందరావు, కాలేషా, జనసేన నాయకులు గోరంట్ల సాయి తదితరులు ఉన్నారు.



## వాటర్ కూలర్ బహువరణ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం మండల టిడిపి నాయకులు రావి శ్రీనివాసులు వారి తండ్రి రావి అంబయ్య జ్ఞాపకార్థం వాటర్ కూలర్లను కొత్త నరసింహపురం పాఠశాలకు టిడిపి మండల అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి, టిడిపి తెలుగు యువత అధ్యక్షులు బొబ్బ రమణారెడ్డి చేతుల మీదగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకి అందజేశారు. ఈ సందర్భంగా రావి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరెన్నో జన్మదిన వేడు కలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. మా శాసనసభ్యులు డా.ముక్కుఉగ్ర నరసింహ రెడ్డి ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా పది మందికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలని చెప్పారు. శాసనసభ్యులు సూచనలు మేరకు మేము ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సానా జైపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు సానా వెంకట నారాయణ రెడ్డి, నాగిరెడ్డిపల్లి పార్టీ అధ్యక్షులు సుంకరి హజరత్, డీలర్ కొట్టె శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ తమ్మినేని చిన గాలిరెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలని వెలుగు ఏపీఎం శేషారెడ్డి అన్నారు. శు క్రవారం గిద్దలూరు మండలంలోని వెలుగు కార్యాలయంలో ఈనారి/సిఆర్‌పిలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎపియం శేషారెడ్డి మాట్లాడుతూ పొదుపు గ్రూప్‌లలోన్ వివరాలు సమగ్ర సమాచారం ఆన్లైన్‌లో పొందుపరచాలని చెప్పటం జరిగింది. అలాగే మహిళలపై జరిగే అన్యాయాలను అరికట్టాలని చెప్పటం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం మూడు రోజులపాటు జరిగిందని ఈ చివరి రోజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో-ఆర్డినేటర్‌లు శిరీష, వెంకటేశ్వర్లు, రంగనాయకులు, కల్పనా, విఓఏలు క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌లు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఓబీ తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు





అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అద్దంకి పట్ట ణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పట్టణ పార్టీ అధ్యక్షుడు హరిగల నాగ రాజు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ముందుగా పుట్టిన రోజు కేకును కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచారు. అదేవిధంగా పట్టణం లోని ఒకటో వార్డు లో తెదేపా నేతలు ఎస్ కే అంజయ్య, కన్నబోయిన సురేష్ రెహమాన్ నేతృత్వంలో కట్ట కింద పాలెం లో పట్టణ పార్టీ అధ్యక్షుడు అరిగల నాగరాజు, ఎం జె స్టాలిన్, పౌలు నేతృత్వంలోనూ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్ని శ్రీనివాసరావు, చుండూరి మురళి సుధాకర్ రావు, కాకాని అశోక్, సంధి రెడ్డి రమేష్, వడ్డవలి పూర్ణచంద్రరావు, పూనూ రు నరేంద్ర, నర్రావుల ఏడుకొండలు, మొహి ద్దిన్ తదితరులు ఉన్నారు. మణికేశ్వరంలో మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఎస్సీ కాలనీ వద్ద గురు వారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో చెక్కపై పుట్టినరోజు శుభాకాంక్షలు చెక్కించి, అందులో కర్పూరం ఉంచి వెలిగించారు. ఐటీడీపీ అధ్యక్షులు కరిముల్లా, మాథ్యూస్, అశోక్, ఆదినారాయణ, రవీంద్ర, రూబేను, పాంటింగ్, మౌలాలి, పున్నయ్య, రషీద్, అబ్దుల్లా, ప్రకాష్, ఉస్మాన్, కమలాకర్, సాల్మన్, ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకల్లో నన్నసాని

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఐటి, విద్యాశాఖ, మానవవనరుల అభివృద్ధిశాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ జన్మదిన వేడుకలను మండలంలోని కోవిలంపాడు పంచాయతీ టిడిపి యువనేత నన్నసానిరమేష్ అధ్వర్యంలో బెంగుళూరు యలహంక ద్వారకానగర్ ప్రాంత ంలో నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి కుటుంబసభ్యుల ఆనందో త్సాహాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ మార్గదర్శకుడుగా యువతకు ఉపాధి ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తూ ప్రభుత్వంలో మంత్రిగా కీలకమైన శాఖలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీలో కార్యకర్తల సంక్షేమానికి కృషిచేస్తున్న యువనేత, మంత్రి నారా లోకేష్ భగవంతుని దయ, ప్రజల ఆశీర్వాదాలు కలిగి ప్రజలకు సేవలు అందించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో నన్నసాని రమేష్, ఏ.వెంకటేష్, నారాయణరావు, అరవ మణి, కాకు గురు, కె.నాగరాజు, వై.శ్రీను, పందిళ్ళ నాగార్జున, డి.గురవయ్య, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం సాయం

కర్లపాలెం, మేజర్ న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు అభినం దనీయమని రాజీవ్ నగర్ గ్రామ పెద్ద గోన ఫాల్ అన్నారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ సహకా



రంతో రాజీవ్ నగర్ కాలనిలో ఒక నిరుపేద వృద్ధురాలకు 10 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ ప్రతి శుక్రవారం గత 3 సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బహదూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెం నారా లోకేష్ జన్మదిన వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలను వేటపాలెం సెంటర్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొం డయ్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం అం గరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. వేటపాలెం మండల తెలుగు యువత అధ్యక్షుడు కొత్త నాగు, నాసిక భద్రయ్య, చుండూరి శంకర్, పొగడదండ వెంకటేశ్వర్లు, అందె శ్రీను, సుభాన, భార్గవ్ తదితరులు పాల్గొని నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు.కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నారా లోకేష్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి రాష్ట్ర అభివృద్ధికి మరింత సేవలందించాలని నాయకులు ఆకాంక్షించారు.



## జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చీమకుర్తి తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈనెల 25వ తేదీన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవ నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని 107సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి & తహసీల్దారు, ఆర్.బ్రహ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మోజెస్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన అడ్వైజర్ కమిటీ బృందం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్‌ను చీమకుర్తి పురపాలక సంఘం అన్నా క్యాంటీన్ అడ్వైజరీ కమిటీ సందర్శించి మధ్యాహ్నం భోజనం చేయడం జరిగింది. అడ్వైజరీ కమిటీ అన్నా క్యాంటీన్ కోవచ్చు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సినదిగా నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణ, కౌన్సిలర్స్ జి అంజనీదేవి, జి రమాదేవి, మహిళా విభాగం అధ్యక్షులు గంగుల పార్వతి, మెప్మా సీవో అంజనీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నర్సింగ్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా వున్నా నర్సింగ్ కాలేజీ విద్యార్థినుల ఫ్రెషర్స్ డే వేడుకలు ధృతి 2026 అత్యంత ఉత్సహంగా సాగాయి. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా ఏసుపాదము, జిజిహెచ్ డిప్యూటీ ంజూఅస్ డా.ఎన్ కిరణ్ కుమార్‌లు వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భగా ఎంతో ప్రతిభతో కళాశాలలో ప్రవేశించిన మొదట సంవత్సరం విధ్యార్ధినులకు సీనియర్స్ ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడ వచ్చి ఎంతో పవిత్ర మైన నర్సింగ్ విద్య అభ్యసించడం అభినందనీయమని, డాక్టర్స్‌కు, పేషంట్లకు అనుసంధానంగా వ్యవహరించే నర్సింగ్ సిబ్బంది సేవలు గొప్పవి అని, ఈ దశగా అందరు శ్రద్దగా చదవాలని, ప్రాక్టీల్, థియరీలో మంచి ప్రతిభ కనబరచాలని కళాశాల ప్రిన్సిపాల్ ఏసుపాదము ఉద్బోధించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ఎన్.కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్రమ శిక్షణతో చదవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఒంగోలు లాంటి కళాశాలలో చదవడం మీ అదృష్టం అని అయన అన్నారు. ఈ కార్యక్రమానికి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుమిత్ర, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.తిరుపతి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.దుర్గా దేవి, సియస్ఆర్‌యంఓ డా.మాధవీలత, డా.చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న సారధ్యంలో రాష్ట్రం ప్రగతిపథం

### సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఏపి ఆదర్శం

### మినీ స్టేడియం, వీరాయపాలెంలో అభివృద్ధి పనుల భూమి పూజలో ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: సంక్షేమ అభివృద్ధి పథకాల అమల్లో దేశానికే ఏపీ రోల్ మోడల్‌గా నిలిచిందని భావితరాల భవిష్యత్తు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి పట్టణంలో మినీ స్టేడియం పనులు పునః ప్రారంభానికి, వీరాయపాలెంలో అభివృద్ధి పనులకు డాక్టర్ లక్ష్మి భూమి పూజ నిర్వహించారు. తూర్పు వీరాయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొని ఆ సందర్భంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి మన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దాదాపు రూ. 3.00 కోట్లతో శంకుస్థాపన చేశారు. వారితో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పంచాయతీ రాజ్ శాఖా డిఈ మాధవరెడ్డి, ఎఈ వెంకటేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల అవసరాల కోసం పనిచేస్తున్న మనకూటమి ప్రభుత్వంలో ఇచ్చిన మాట నిలుపుకోవడం మన చంద్రన్న బాటని అన్నారు. నెలలు గడవకముందే అభివృద్ధి పరుగులు





తీస్తుందని తూర్పు వీరాయపాలెం పల్లెల్లో అభివృద్ధి శోభ కనిపిస్తుందని ఆమె వివరించారు. దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో పనులు జరుగుతున్నాయని తనకెంతో ఆనందంగా ఉందని డాక్టర్ లక్ష్మీ వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసిపి ఓర్వలేకపోతూ అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు అక్రమ సంపాదన మీద పుట్టిన పార్టీ వైసిపి అని డాక్టర్ లక్ష్మి అన్నారు. తెలుగు తమ్ముళ్లకు కొండం త అండా లోకేష్ అని రాష్ట్ర భవిష్యత్తు ను నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు లోకేష్ అని ఆమె అన్నారు. 2.16కోట్లు తో మినీ స్టేడియం నిర్మాణ పనులను డాక్టర్ లక్ష్మీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జిల్లా క్రీడా శాఖ అధికారి రాజేశ్వరి, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏ.ఎం.సి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, ఒంగోలు పార్లమెంట్ టీడీపి ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, మండల పార్టీఅధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, జిల్లా టిడిపి కార్యదర్శి పటాన్ సుభాని, గ్రామ పార్టీ అధ్యక్షులు మందాది వెంకటేశ్వర్లు, కొండలు, గ్రామ నాయకులు, మహిళాలు, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

పొదిలి, మేజర్ న్యూస్: రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరి కుంట్ల అనిల్, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు, సంబరాలు నిర్వహించారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్ వద్ద వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పార్టీ శ్రేణులు భారీ కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపిం చుకుంటూ లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. రాజకీయ సంబరాలకే పరిమితం కాకుండా, సేవా కార్యక్రమాల్లో భాగంగా జిల్లా టిఎన్‌ఎస్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ చికిత్స పొందు తున్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. యువ నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని టిడిపి కార్యకర్తలు భారీగా బాణాసంచా పేల్చి తమ



అభిమానాన్ని చాటుకున్నారు. జై లోకేష్, జై టిడిపి నినాదాలతో బస్టాండ్ పరిసర ప్రాంతాలు మారు మోగాయి. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులు ఎలమంద, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిడిపి మండల కార్యదర్శి దోర్నాల అంజిరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మౌలాలి మండల కార్యదర్శి కాటూరి శ్రీనివాసులు, మాజీ శివాలయం చైర్మన్ సామంత పూడి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ గాలి ముట్టి నరసింహారావు, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నిస్సాబెగం, కల్లూరు సోమయ్య, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, వీరిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, రాష్ట్రానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# వీధి వ్యాపారులు క్రెడిట్ కార్డు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్‌కమిషనర్ వై రామకృష్ణయ్య

చీమకుర్తి, మేజర్‌న్యూస్: వీధి వ్యాపారులకు పిఎం స్వానిధి పథకం ద్వారా రుణాలు మంజూరు చేయడంతోపాటు వారికి అదనంగా క్రెడిట్ కార్డు సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందని అందులో భాగంగా జాతీయ స్థాయిలో ఈ సదుపాయాన్ని కేరళ రాష్ట్రం తిరువనంతపురం లో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే అన్ని రాష్ట్రాలు/అన్ని పురపాలక సంఘాల లో కూడా ఈ క్రెడిట్ కార్డు సదుపాయాన్ని అందించేందుకు నేడు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణం లోని వీధి వ్యాపారులకు ప్రస్తుత స్కీం లిపిఎం స్వానిధి 2.0లి ద్వారా మొదటి విడత రూ.15,000, రెండవ విడత రూ.25,000, మూడవ విడతగా రూ.50,000



ఋణం బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి ఇవ్వడం జరుగుతుందని, లి2.0లి ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు చీమకుర్తి పట్టణం లోని వీధివ్యాపారులలో 72 మందికి రూ.19,95,000 రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. వీరే కాకుండా ఇంకా అర్హత కలిగిన వీధి వ్యాపారులు ఉన్నట్లయితే వారికి కూడా రుణాలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే వీధి వ్యాపారులు గా సర్వే లో రాని వారు ఎవరైనా ఉన్నట్లయితే తమ కార్యాలయంలో సంప్రదించాలని, లేదా ఆయా ప్రాంతంలోని ఆర్పీ (రిసోర్స్ పర్సన్)ను కలిసి వీధి వ్యాపారుల సర్వే చేయించు కోవాలన్నారు. ప్రారంభంగా శు క్రవారం 5మంది వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిటీ మిషన్ మేనేజర్ కె.రఘు, వార్డు కౌన్సిలర్ రమాదేవి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎస్ అంజనాదేవి, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు శివశంకర్ మెప్మా సిబ్బంది మరియు వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# పల్లెల ప్రగతికి చిరునామా చంద్రబాబు: గొట్టిపాటి లక్ష్మీ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గ్రామాల అభివృద్ధికి ప్రగతికి చిరునామా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గ్రామాల అభివృద్ధి కోసం పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను ఏర్పాటు చేసినట్లు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ముండ్లమూరు మండలం, రెడ్డి నగర్ టు బసాపురం రోడ్డు నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోటి 90 లక్షలు మంజూరు చేసి దర్శి ప్రజలకు సంక్రాంతి కానుక అందజేశారని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఆ రోడ్డు పనులను శుక్రవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నిరంతరం అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లోకేష్ పడుతున్న కష్టం చూస్తున్నాము. ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నారని డాక్టర్ లక్ష్మి అన్నారు. అదే స్ఫూర్తితో దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చాలన్న సంకల్పంతో నా ప్రయాణం సాగుతుందన్నారు 19 నెలల కూటమిపాలనలో ప్రజల అవసరాలు తీర్చే లక్ష్యంగా దాదాపు 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ముందుకు వెళుతున్నాయని ఆమె వివరించారు. నారా లోకేష్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా గ్రామ టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలును డాక్టర్. గొట్టిపాటి లక్ష్మీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏ.ఎం.సి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మండల బిజెపి అధ్యక్షులు మందలపు శేషయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు, నీటిసంగం అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, క్లస్టర్స్, యూనిట్ , బూత్ ఇంచార్జ్‌లు, గ్రామ నాయకులు, మహిళాలు, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.







## వన సంరక్షణ చైర్మన్ ఉస్సెల బెంజి, వైస్ చైర్మన్‌గా సిద్దిల మరియమ్మలు ఏకగ్రీవం

హనుమంతునిపాడు, మేజర్ న్యూస్ మండల పరిధిలోని హాజీపురం గ్రామంలో వన సంరక్షణ ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఉస్సేల బెంజి, వైస్ చైర్మన్‌గా సిద్దిల మరియమ్మను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమంతుని పాడు మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, గాడ్ బీట్ ఆఫీసర్ వాచర్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, హాజీపురం గ్రామ తెలుగుదేశం నాయకులు గాయం సుబ్బారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మేడపిలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మేడపిలో ఘనంగా మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకల్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు టి.ఆనంద రావు, యూనిట్ ఇంచార్జి గుర్రం సునీల్, డబ్ల్యూయుఏ చైర్మన్ యం.అచ్చయ్య, దేవస్థానం చైర్మన్ జి.నారాయణ, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామానంద ట్రస్ట్ సహకారంతో టిబి రోగులకు ఆహార కిట్లు

సూర్యప్రతినిధి, బాపట్ల




బాపట్ల జిల్లా నేషనల్ టిబి ఎలిమినేషన్ ప్రోగ్రాం (చీజ్రూ) మరియు ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ (గ్రామీదీవీదీూ) కార్యక్రమంలో భాగంగా రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో టిబి రోగులకు 200 పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా గౌరవ ఎంపీ శ్రీ టి. కృష్ణ ప్రసాద్ గారు, జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ డా. వి. వినోద్ కుమార్ గారు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. విజయమ్మ గారు, అదనపు డీఎంహెచ్ఓ & డీఎల్ఏటీఓ డా. వి. సోమల నాయక్ గారు, రామానంద ట్రస్ట్ సభ్యులు డా. శ్రీకాంత గారు, ఇతర జిల్లా అధికారులు మరియు చీజ్రూ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, టిబి రోగులకు వైద్య చికిత్సతో పాటు పోషకాహారం అందించడం చాలా ముఖ్యమని, సమాజంలోని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని తెలిపారు. టిబి నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా టిబి రోగులకు మానసికంగా మరియు శారీరకంగా మద్దతు లభిస్తుందని అధికారులు తెలిపారు.




## ప్రజలకు దాహార్తిని తీరుస్తున్న లివింగ్ హోప్ మినిస్ట్రీస్

నిజాంపట్నం, మేజర్ న్యూస్: రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధినోచుకొని మారుమూల గ్రామలలోని గ్రామీణ ప్రజలకు దాహార్తిని తీర్చడానికి లివింగ్ హోప్ మినిస్ట్రీస్ సంస్థ సేవ చేయడానికి మీ ముందుకు వచ్చిందని డైరెక్టర్ గూడూరు మధుబాబు మరియు సుమని తెలిపారు. శుక్రవారం అడవులదీవి గ్రామంలో ఆ సంస్థ ఆధ్వర్యంలో పాస్టర్ దున్న విజయబాబు ప్రార్థన మందిరం ఆవరణలో నూతన త్రాగునీటి బోర్ మంచి నీటి పంపును నిర్మించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మధుబాబు, సుమని నిసంగతులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నిండు ప్రాణాన్ని కాపాడిన సిఐ రామారావు

దర్శి, మేజర్‌న్యూస్: సకాలంలో స్పందించి ఓ నిండు ప్రాణాన్ని దర్శి సీఐ రామారావు కాపాడిన సంఘటన శుక్రవారం శంకరాపురం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ఉల్లగల్లు గ్రామానికి చెందిన తప్పెట చిన్న, రాజ్యం ఇరువురు దంపతులు.చిన్న ఒంగోలులో వాచ్మెన్ గా పనిచేస్తు అక్కడే నివాసం ఉంటున్నాడు. ఉల్లగల్లు బ్యాంకు లోనే నగదును తీసుకొని ఒంగోలు వెళుతుండగా శంకరాపురం తిమ్మాయపాలెం మధ్యలో ప్రమాదం చోటుచేసుకుంది. స్కూల్ బస్సు స్కూటీ ఢీకొన్న సంఘటనలో చిన్న అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య రాజ్యం తీవ్రగాయాలై ఉంటన్ని ఒంగోలు వెళ్తున్న సిఐ రామారావ్ గమనించారు. 108 వాహనం రాకపోవడంతో ఆమెను ఆటోలో హాస్పటల్ కు తరలించి ప్రాణాలు కాపాడారు. వెంటనే రాకపోకలను పునరుద్ధించారు. సిఐ రామారావు మానవత్వాన్ని పలువురు అభినందించారు.



## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు కేక్ కట్ చేసి నారా లోకేష్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వి.సుబ్బయ్య, సమర రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ఓబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు మానం రమేష్ బాబు, షేక్ బడే, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్.వెంకట్రావు, బీసీ సెల్ సీనియర్ నాయకులు రమేష్ బాబు, సీనియర్ నాయకులు కైపు రామకోటిరెడ్డి, శివ నాగిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుల వెంకారెడ్డి, యువ నాయకులు సాగర్, ఐ.శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణ్ చక్రవర్తి, సానే సురేష్, చాట్ల దానీ, జాస్తి గిరి బాబు, షేక్ సైదా, పుట్టా నరసింహారావు, వెలుగు సుబ్బారావు, యతం శ్రీనివాస్ రెడ్డి, సోము శ్రీనివాస్ రెడ్డి, వీర నాగిరెడ్డి, కుమ్మిత వెంకట రెడ్డి, పెరిరెడ్డి, యాడిక శ్రీకాంత్ రెడ్డి, జనసేన నాయకులు కనిగంటి వెంకటేశ్వర్లు, తూము రవి కుమార్, మారిశెట్టి హనుమంత రావు, మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎం.సుజాత, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్ అందుకున్న రాజు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి, టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న మండల టిడిపి సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజును ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అభినందించి బ్లడ్ డొనేషన్ సర్టిఫికేట్ అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో భాగస్వాములై టిడిపి అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నందుకు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేకంగా రామకృష్ణంరాజును అభినందించారు. అదేవిధంగా మండలం నుండి బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న టిడిపి శ్రేణులకు ఎమ్మెల్యే అభినందించారు.

## పేదరిక రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలి: ఎంపి

సూర్యప్రతినిధి, బాపట్ల




పేదరిక రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. జిల్లా అభివృద్ధిపై సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో కమిటీ చైర్మన్ పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన జరిగింది. కేంద్రం నిధులతో అమలయ్యే సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. బాపట్ల జిల్లా పర్యాటక కేంద్రంగా అభివృద్ధిలోకి రానుందని, లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ చెప్పారు.



## మధ్యాహ్న భోజనంలో నాణ్యతలు పాటించాలి: జిటిఆర్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు ఎలిమెంటరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో మధ్యాహ్నం గురించి వివరాలు అడిగి తెలుసుకుని నాణ్యతను పాటించాలని తెలియజేశారు.